# తెహల్కా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి వార్త సంచలనం

హైదరాబాద్, విజయవాడ | శనివారం | 18-04-2026 | పేజీలు : 6



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి

డో.నెం.6-5-69/1, రెడ్ క్రాస్ వీధి, టి.నగర్, రాజమండ్రి
తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533101

వడదెబ్బ - జాగ్రత్తలు

వడదెబ్బ లక్షణాలు : ★ చెమట పట్టక పోవడం ★ శరీర ఉష్ణోగ్రత పెరగడం ★ వణుకు పుట్టడం - మగత నిద్ర లేదా కలవరింతలు ★ ఫిట్స్ పాక్షికంగా అపస్మారక స్థితి

చేయకూడనవి :-
- తీవ్ర ఉష్ణోగ్రతలుండే సమయంలో ఎక్కువగా తిరగరాదు.
- రోడ్లవెంట విక్రయించే చల్లని రంగు పానీయాలు తాగరాదు.
- రోడ్ల మీద అమ్మే కలుషిత ఆహారం తినరాదు.
- మాంసాహారం తగ్గించాలి. తాజా కూరగాయల్ని ఆహారంగా తీసుకోవాలి.
- మద్యం సేవించరాదు.

చేయాల్సినవి :-
- నీరు, పళ్ళ రసాలు, కొబ్బరినీళ్ళు మజ్జిగ ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి
- నలుపు మందంగా ఉండే వాటికి బదులు లేత రంగుల్లో లభించే తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి.
- రోజు కనీసం 15 గ్లాసుల నీళ్ళు తాగాలి
- పరిశుభ్రత ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఆహారం తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు తీసుకోవాలి.
- ఎండవేళ ఇంటిపట్టునే ఉండాలి. బయటికి వెళ్ళాల్సివస్తే గొడుగు, టోపీ వంటివి తీసుకువెళ్తే మంచిది.
- ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలి.

ప్రథమ చికిత్స
- వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ఉండే ప్రదేశానికి చేర్చాలి.
- చల్లటి నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం అంతా తుడవాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు ఇలాగే చేస్తుండాలి.
- ఫ్యానుగాలి / చల్లని గాలి తగిలేలా ఉండాలి.
- ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన గ్లూకోజు ద్రావణం లేదా ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణం (ఓఆర్ఎస్) తాగించాలి.
- పిల్లలు, గర్భిణీలు మరియు వృద్ధులు ఎండాకాలం మరింత శ్రద్ధ తీసుకోవాలి.
- వడదెబ్బ తగిలి అపస్మారక పరిస్థితిలో ఉన్న రోగికి నీరు తాగించకూడదు. వీలయినంత త్వరగా దగ్గరలోని ఆసుపత్రికి తరలించాలి.


# మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు -
# ప్రభుత్వానికి మాట రానివ్వద్దని సీఎం ఆదేశాలు

- ఎన్డీఎస్ఏ మార్గదర్శకాల మేరకే చేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి
- మంత్రి ఉత్తమ్‌తో కలిసి అధికారులతో ఢిల్లీలో సమీక్ష
- గత పాలకుల తప్పుల వల్లే బ్యారేజీలు పనికిరాకుండా పోయాయన్న ముఖ్యమంత్రి
- కేంద్రమంత్రి జోషితో రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ
- ధాన్యం సేకరణ కోసం కేంద్రమంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి
- 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలని విజ్ఞప్తి
- రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చ



కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. వానాకాలం యాసంగి పంటకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలని వారు కేంద్రమంత్రిని కోరారు. 2025-26 సీజన్ కు గాను యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ధాన్యం సేకరణ, కేంద్ర ప్రభుత్వం వాటా సంబంధిత అంశాలపై కేంద్రమంత్రితో వారు చర్చించారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేయాలని వారు కోరారు.

దేశ రాజధాని ఢిల్లీలో ఒక ఆసక్తికర రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే పరిటాల సునీత సహా పలువురు మహిళా ఎంపీలు, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫోటోలను పరిటాల సునీత తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేయడంతో అవి వైరల్ అయ్యాయి. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాలపై చర్చించేందుకు ఏప్రిల్ 16 నుంచి 18 వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల కోసం వివిధ పార్టీల నేతలు ఢిల్లీకి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పార్లమెంట్ ప్రాంగణంలో రేవంత్ రెడ్డి, టీడీపీ మహిళా ఎమ్మెల్యేల మధ్య ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. ఈ భేటీకి సంబంధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. ప్రస్తుతం టీడీపీ కేంద్రంలో ఎన్డీఏ కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉండగా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిలో కీలకపాత్ర

మిగతా 2లో



## ప్రపంచ దేశాలకు ఇరాన్ శుభవార్త... హార్మూజ్‌ను పూర్తిగా తెరిచామంటూ ప్రకటన

- హార్మూజ్ జలసంధిని వాణిజ్య నౌకల కోసం తెరిచినట్లు ప్రకటించిన ఇరాన్
- లెబనాన్‌లో కాల్పుల విరమణ కొనసాగినంత కాలం ఈ నిర్ణయం అమలు
- నిర్ణీత మార్గంలోనే నౌకలు ప్రయాణించాలని స్పష్టం చేసిన ఇరాన్
- ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ అధికారిక ప్రకటన

ఇటీవల కాలంలో చమురు, ఎల్పీజీ సంక్షోభంలో అల్లాడిపోతున్న ప్రపంచ దేశాలకు ఇరాన్ తియ్యని కబురు వినిపించింది. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హార్మూజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. హర్మ్యాజ్ ను పూర్తిగా తెరిచినట్లు వెల్లడించింది. లెబనాన్‌లో అమలవుతున్న కాల్పుల విరమణ కొనసాగినంత కాలం, ఈ జలసంధి గుండా అన్ని రకాల వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ శుక్రవారం అధికారికంగా వెల్లడించారు. "లెబనాన్‌లో కాల్పుల విరమణ ఒప్పందానికి అనుగుణంగా,

మిగతా 2లో



2లో

## షేక్ హసీనాను బంగ్లాకు అప్పగించే అంశాన్ని సమీక్షిస్తున్నాం : భారత్

- కొత్త ప్రభుత్వంతో నిర్మాణాత్మకంగా కలిసి పనిచేయడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతానికి భారత్ ప్రయత్నిస్తోందని వెల్లడి



2లో

## మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర : కేంద్రంపై రాహుల్ ధ్వజం

- మహిళా రిజర్వేషన్ల మాటున డీలిమిటేషన్ అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే మోదీ వ్యూహం : రాహుల్

## దక్షిణాదికి అన్యాయం జరగదు.. రేవంత్ ఫార్ములా వెనుక అసదుద్దీన్: కిషన్ రెడ్డి



2లో

- డీలిమిటేషన్ విషయంపై ప్రజలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తప్పుదోవ పట్టిస్తున్నాయన్న కిషన్ రెడ్డి
- అన్ని రాష్ట్రాలకు మోదీ సమన్యాయం చేస్తారని వ్యాఖ్య జనాభా ప్రాతిపదికన సీట్ల విభజన జరిగినా దక్షిణాది ప్రాధాన్యత తగ్గబోదని వెల్లడి
- హైబ్రిడ్ ఫార్ములాను రేవంత్ చేత ఒవైసీ చెప్పించారని విమర్శ

## తేజస్వి సూర్యపై చర్యలు తీసుకోవాలంటూ పొన్నం లేఖ..



2లో

- తెలంగాణలో దుమారం రేపుతున్న తేజస్వి సూర్య వ్యాఖ్యలు
- క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ డీజీపీకి పొన్నం లేఖ
- చట్టసభల్లో సభ్యులు మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు లేదన్న డీజీపీ



## మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఇండి కూటమి వ్యతిరేకం: అమిత్ షా

దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లను వేగంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులపై శుక్రవారం సుదీర్ఘ చర్చలు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరగనుంది. డీలిమిటేషన్ బిల్లులకు సాధారణ మెజారిటీయే అవసరమైనందున అవి సులభంగానే ఆమోదం పొందే అవకాశముంది. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ కావాల్సి ఉంటుంది. దీనిపైనే ఉత్కంఠ నెలకొంది. మహిళలకు రిజర్వేషన్ కల్పించే అదృష్టం తమకు దక్కింది కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. నియోజకవర్గాల

మిగతా 2లో

## ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలను ప్రభుత్వం నట్టేట ముంచింది: కవిత

- ఆరు నెలల్లోగా పీఆర్సీ అమలుచేస్తామన్న హామీ ఏమైందని ప్రభుత్వానికి కవిత ప్రశ్న
- పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న వాగ్దానాన్ని గాలికి వదిలేశారని విమర్శ
- రిటైర్మెంట్ బకాయిల కోసం వృద్ధాప్యంలో ఉద్యోగులు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన



2లో



2లో

## అణు నిల్వల అప్పగింతకు ఇరాన్ ఓకే: డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

- ఇరు దేశాల మధ్య ఒప్పందానికి మంచి అవకాశాలు ఉన్నాయని వెల్లడి
- మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ప్రధాని, ఆర్మీ చీఫ్‌కు ప్రశంసలు
- ఇరాన్ విషయంలో పోప్ లియో వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్
- ఒప్పందం కుదరకపోతే మళ్లీ దాడులు తప్పవని హెచ్చరిక

## డీలిమిటేషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి : మోదీ సర్కార్‌కు విపక్షాలు డిమాండ్

- నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై భగ్గుమన్న ప్రతిపక్ష పార్టీలు
- ఆ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న విపక్షాలు
- మోదీ సర్కార్‌పై కాంగ్రెస్, ఆర్‌జేడీ, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ ఫైర్



తెహెల్కా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి వార్త సంచలనం



# మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులు - ప్రభుత్వానికి మాట రానివ్వద్దని సీఎం ఆదేశాలు

పోషిస్తోంది. ఇలా భిన్న రాజకీయ ధ్రువాలకు చెందిన నేతలు కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యేగా కొనసాగిన నేపథ్యంలో పాత పరిచయాల కారణంగానే మర్యాదపూర్వక భేటీ అని భావిస్తున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు ఎన్డీఎస్ఏ మార్గదర్శకాలకు అనుగుణంగానే చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దిల్లీలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి బ్యారేజీల ప్రస్తుత స్థితిగతులపై అధికారులు, ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల పునరుద్ధరణ పనుల కోసం ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీ కన్వీనర్ కల్నల్ పరీక్షిత్ మెహ్రాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. బ్యారేజీల తనిఖీలు, బోరు బావుల తవ్వకాలు, పనుల వేగాన్ని పెంచడానికి తీసుకున్న చర్యల పురోగతి గురించి ఆయన ఆరా తీశారు.

**ప్రభుత్వానికి ఎటువంటి మాట రానివ్వకూడదు :** ఈ మేరకు మేడిగడ్డ బ్యారేజీ వద్ద బోర్ల తవ్వకాల పనులు ఈ నెల చివరి నాటికి ఊపందుకొంటాయని కల్నల్ పరీక్షిత్ వివరించినట్లు తెలిసింది. పునరుద్ధరణ పనుల వేగాన్ని ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఉద్ఘాటిస్తూ తాత్కాలిక చర్యలకు పాల్పడటం లేదా పనులను అసంపూర్ణంగా వదిలేయడం వంటివి చేయకూడదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ప్రభుత్వానికి ఎటువంటి మాట రానివ్వద్దని, ఇబ్బందులకు ఎలాంటి తావు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పూర్తి స్థాయిలో వినియోగంలోకి రావాలి :** గత ప్రభుత్వం ఇలాంటి నిర్లక్ష్యపూరిత పనులు చేసి అనేక తప్పిదాలు చేయడం వల్లే ఈ బ్యారేజీలు నిరుపయోగంగా ఉండిపోయాయని రేవంత్ పేర్కొన్నారు. ఇటువంటి తప్పులు మళ్లీ జరగకుండా చూసుకోవాలని, బ్యారేజీలను చాలా పకడ్బందీగా పునరుద్ధరించి వాటిని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శులు శ్రీధర్, సందీప్‌కుమార్ సుల్తానియా, రామగుండం సీఈ శ్రీనివాస్ గుప్తా, మాణిక్ రాజ్, ఇతర ఇంజినీర్లు పాల్గొన్నారు.

**మేడిగడ్డకు వెళ్లి పరిశీలించనున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు :** ఇదిలా ఉండగా మేడిగడ్డ ఆనకట్ట మరమ్మతుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు అక్కడకు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లనున్నారు. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన పార్టీ నేతలు కొందరు శనివారం రోజున మేడిగడ్డ ఆనకట్టను పరిశీలించనున్నారు. ఈ నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటనకు వెళ్లనున్నారు. ఆనకట్ట మరమ్మతుల ప్రక్రియను పరిశీలించనున్నారు. దాంతో రెండు రోజుల ముందే అక్కడకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టాలని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు.

**పునరుద్ధరణ పనుల కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు :** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల పునరుద్ధరణ పనులు వేగం పెంచడానికి ప్రభుత్వం దృష్టి పెట్టింది. రూ.వేల కోట్ల విలువైన సాగునీటి పథకాన్ని అతి త్వరలో వినియోగంలోకి తీసుకొచ్చేలా కసరత్తు చేస్తోంది. దానికి తగ్గట్టుగా బ్యారేజీల పునరుద్ధరణకు పరీక్షిత మెహ్రా నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ ఏర్పాట్లు చేసినట్లు ఇటీవల ఉత్తమ్ కుమార్ పేర్కొన్నారు. మేడిగడ్డను కనీసం పాక్షికంగానైనా ఉపయోగంలోకి తేవాలని మంత్రి తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, విజిలెన్స్ కమిషన్ తదితర చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బ్యారేజీల డిజైన్, ఫౌండేషన్, ప్రణాళిక, అమలు అంశాల్లో ఎన్నో లోపాలను గుర్తించాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. నిర్మాణ సంస్థలు ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే నీటిపారుదలశాఖ కార్యదర్శి శ్రీధర్, కర్నల్ పరీక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపుల్లో ఉండాలని మంత్రి ఉత్తమ్ సూచించారు. 45 రోజులపాటు నిరంతరం పరీక్షలు నిర్వహించేలా బ్యారేజీల ప్రాంతాల్లోనే ఉండాలన్న మంత్రి ఉత్తమ్ వారికి నిర్మాణ సంస్థలు పూర్తి సహకారం అందించాలని నిర్దేశించారు.

# మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర : కేంద్రంపై రాహుల్ ధ్వజం

ప్రభుత్వం ఇప్పుడు పెట్టేది అసలు మహిళా బిల్లే కాదని, 2023లోనే అది ఆమోదం పొందిందని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పుడు కొత్తగా మహిళా బిల్లు పెట్టాల్సిన అవసరమే లేదని చెప్పారు. మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పాత మహిళా బిల్లును రద్దుచేసి కొత్త బిల్లు తీసుకురావాలని కేంద్రానికి సవాల్ విసిరారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా మద్దతు ఇస్తుందని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులపై శుక్రవారం మధ్యాహ్నం లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కీలక కామెంట్స్ చేశారు. ఆ వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. కేవలం అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే ప్రధాని మోదీ ఈ రాజకీయ వ్యూహాన్ని పన్నారని ఆయన విమర్శించారు. బీజేపీ తమకు లాభం చేకూర్చేలా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ ప్రయత్నాన్ని 'గెర్రీమాండరింగ్'గా రాహుల్ అభివర్ణించారు. 2029 ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ ఈ కుట్రకు తెర తీసిందని, నియోజకవర్గాల పటాలను మార్చడం ద్వారా ప్రతిపక్షాల బలాన్ని తగ్గించాలని మోదీ చూస్తున్నారని రాహుల్ ఆరోపించారు.

మహిళా రిజర్వేషన్లే ఈ పార్లమెంటు సెషన్ అజెండా అయితే, తాము ఏమాత్రం సంకోచించకుండా ఈ క్షణంలోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. 2023లో పార్లమెంటు ఆమోదాన్ని పొందిన మహిళా రిజర్వేషన్ చట్టం అమలు విషయంలో కేంద్ర సర్కారుకు సహకరించేందుకు మేం రెడీ. కానీ ఇప్పుడు కేంద్ర సర్కారు తేవాలని చూస్తున్నది మహిళా కోటా బిల్లులా కనిపించడం లేదని రాహుల్ విమర్శించారు. దానితో డీలిమిటేషన్‌కు లింకులు పెడుతున్నారని మండిపడ్డారు. భారతదేశ జాతీయ ఆలోచనా విధానంలో మహిళలు ఒక చోదక శక్తి అని ఆయన అన్నారు. మనమంతా మహిళల జీవితాల ద్వారా ఎంతో ప్రభావితులం అయ్యామని, ఎన్నో విషయాలను నేర్చుకున్నామన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్, జనాభా గణనలతో మహిళా కోటాకు ముడిపెట్టడం సరికాదన్నారు. మహిళా కోటా అమలుకు డీలిమిటేషన్ తో అసలు సంబంధమే లేదని, దీన్ని వెంటనే అమల్లోకి తేవచ్చని రాహుల్ తెలిపారు. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేసేలా నియోజకవర్గాల పునర్విభజన చేయడం అనేది దేశ వ్యతిరేక చర్య కంటే తక్కువేం కాదన్నారు. కులగణన డేటాను విస్మరించడం ద్వారా ఓబీసీ, దళిత, ఆదివాసీ వర్గాల హక్కులను కేంద్రం దోచుకుంటోందని ('హిస్సా చోరీ') ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇంద్రజాలికుడు అడ్డంగా దొరికిపోయారు**

ప్రధాని మోదీని ఇంద్రజాలికుడితో పోలుస్తూ, ఆయన మ్యాజిక్ ట్రిక్స్ ఇప్పుడు పని చేయడం లేదని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ఇంద్రజాలికుడు ఇప్పుడు అడ్డంగా దొరికిపోయారు అని ఆయన విమర్శించారు. బాలాకోట్ స్ట్రైక్స్, నోట్ల రద్దు వంటివి గతంలో ప్రధాని చూపిన మ్యాజిక్ ట్రిక్స్ అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు డీలిమిటేషన్ బిల్లు ద్వారా దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చాలని మోదీ చూస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత ఆరోపించారు. దేశ రాజకీయాల్లో జరుగుతున్న మార్పులను చూసి మోదీ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే మహిళా రిజర్వేషన్ల ముసుగులో నియోజకవర్గాల పెంపు చేపట్టి తమ బలాన్ని పెంచుకోవాలని చూస్తోందన్నారు. నిజమైన శక్తి ఎప్పుడూ చీకటిలోనే దాగి ఉంటుంది, అది బయటకు కనిపించదని ఒక కథ రూపంలో ఇంద్రజాలికుడి ఉదాహరణను రాహుల్ వివరించారు.

**ప్రధానిని ఇంద్రజాలికుడు అని పిలవడం సరికాదు**

ఇక రాహుల్ గాంధీ ప్రధానిని ఇంద్రజాలికుడు అని పిలవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి పదాలు అసభ్యకరమైన పదజాలం కిందకు వస్తాయన్నారు. ఇక రాహుల్ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని, సభలో గౌరవప్రదమైన భాషను వాడాలని హెచ్చరించారు. చర్చలోని అంశానికి లోబడి మాట్లాడాలని సూచించారు. ఈ క్రమంలో సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి, సభ గందరగోళంగా మారింది.

**16 ఇప్పుడొక చిక్కుముడిలా మారింది**

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభమైన తేదీలోని 16 అనే అంకె ఇప్పుడొక చిక్కుముడిలా మారిందని రాహుల్ అన్నారు. ఈ తేదీ వెనుక ఒక పెద్ద రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రాహుల్ తన ఫోన్‌ను చూసుకుంటూ 16వ తేదీ కోసం ఎదురుచూడండి, ఆ నంబర్ 16లోనే ఈ చిక్కుముడికి సమాధానం ఉందని వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 16న ప్రభుత్వం హడావుడిగా మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను ప్రవేశపెట్టడం వెనుక ఒక రకమైన భయం కనిపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల మ్యాప్‌ను మార్చే ఉద్దేశంతోనే ఈ 16వ తేదీని ఎంచుకున్నారని రాహుల్ చెప్పారు. ఇవాళ ప్రధాని మోదీ ప్రసంగం శక్తి హీనంగా సాగిందని చెబుతూ, ఈ మొత్తం వ్యవహారమంతా "16" అనే అంకె చుట్టూ తిరుగుతోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు సభలో చర్చనీయాంశమయ్యాయి.

## ప్రపంచ దేశాలకు ఇరాన్ శుభవార్త... హర్మూజ్ ను పూర్తిగా తెరిచామంటూ ప్రకటన

ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ప్రకటించిన సమన్వయ మార్గంలో, మిగిలిన కాల్పుల విరమణ కాలానికి హర్మూజ్ జలసంధి గుండా అన్ని వాణిజ్య నౌకల ప్రయాణానికి మార్గం పూర్తిగా తెరిచి ఉంటుంది" అని మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ చమురు వాణిజ్యంలో హర్మూజ్ జలసంధి అత్యంత వ్యూహాత్మకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ తాజా నిర్ణయం వాణిజ్య వర్గాలకు ఊరటనిస్తోంది. అయితే, నౌకలు తమ దేశ మారిటైమ్ సంస్థ నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించాలనే షరతును ఇరాన్ విధించింది. లెబనాన్‌లో శాంతియుత వాతావరణం కొనసాగేలా చూసే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## వేసవిలో పెరుగు త్వరగా పులవకుండా ఉండాలంటే..

వేసవిలో పెరుగు భారతీయ కుటుంబాల్లో రోజూ తీసుకునే ముఖ్యమైన ఆహారం. ఇది తేలికగా జీర్ణమవుతూ శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. అయితే, ఈ కాలంలో పెరుగు త్వరగా పులిసిపోవడం సాధారణ సమస్యగా మారుతుంది. రాత్రి తోడు పెట్టిన పెరుగు ఉదయం వచ్చే సరికి ఎక్కువగా పులిసిపోవడం చాలా మందికి ఎదురయ్యే పరిస్థితి. అధిక ఉష్ణోగ్రతల వల్ల ఫర్మెంటేషన్ వేగంగా జరిగి పెరుగు రుచి మారిపోతుంది. కానీ కొన్ని చిన్న మార్పులతో ఈ సమస్యను సులభంగా నియంత్రించవచ్చు. వేసవిలో పెరుగు త్వరగా పులవడానికి ప్రధాన కారణం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటమే. వేడి వాతావరణంలో బాక్టీరియా వేగంగా పెరిగి పాలలోని చక్కెరలను లాక్టిక్ ఆమ్లంగా త్వరగా మార్చేస్తుంది. దీంతో పెరుగు త్వరగా పులుపు రుచిని పొందుతుంది. ఒకసారి ఈ ప్రక్రియ మొదలైతే, ఫ్రిజ్‌లో పెట్టకపోతే అది ఇంకా కొనసాగుతుంది. ఈ సమస్యను తగ్గించడానికి ఫర్మెంటేషన్ సమయాన్ని నియంత్రించడం చాలా ముఖ్యం.

**తోడు వేసే పరిమాణం..** వేసవిలో పెరుగు త్వరగా తయారయ్యే అవకాశం ఉన్నందున సాధారణంగా కంటే ముందుగానే చెక్ చేయాలి. పెరుగు తయారు కాగానే వెంటనే ఫ్రిజ్‌లో పెట్టడం మంచిది. అవసరంలేకుండా రాత్రంతా బయట ఉంచితే అది మరింత పులిసిపోతుంది. తోడు వేసే పెరుగు పరిమాణం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. చాలా మంది ఏడాది మొత్తం ఒకే పరిమాణం వాడుతారు, కానీ వేసవిలో ఇది సరైన విధానం కాదు. తక్కువ పెరుగుతో తోడు వేయడం వల్ల ఫర్మెంటేషన్ వేగం తగ్గుతుంది. సాధారణంగా 500 మిల్లీలీటర్ల పాలకు అర టీ స్పూన్ పెరుగు సరిపోతుంది. పెరుగు పెట్టే ప్రదేశం కూడా రుచిపై ప్రభావం చూపుతుంది. వంటగదిలో వేడి ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉంచితే అది త్వరగా పులుస్తుంది. కాబట్టి చల్లగా ఉండే మూలలో ఉంచడం, నేరుగా సూర్యరశ్మి పడకుండా చూసుకోవడం మంచిది. అవసరమైతే ఇన్సులేటెడ్ బాక్స్ లేదా కాసెరోల్ ఉపయోగించవచ్చు.

# అణు నిల్వల అప్పగింతకు ఇరాన్ ఓకే: డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

అమెరికా, ఇరాన్ మధ్య గత ఆరు వారాలుగా నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు త్వరలో తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. అణు కార్యక్రమానికి కీలకమైన శుద్ధి చేసిన యురేనియం నిల్వలను అప్పగించేందుకు ఇరాన్ అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదరడానికి చాలా మంచి అవకాశాలు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ కొనసాగుతున్న చర్చల్లో ఇదొక కీలక ముందడుగు అని ట్రంప్ అభివర్ణించారు. "వారు శుద్ధి చేసిన యురేనియంను మాకు తిరిగి ఇవ్వడానికి అంగీకరించారు" అని ఆయన తెలిపారు. ఈ వారాంతంలోనే తదుపరి చర్చలు జరగవచ్చని, ప్రస్తుత కాల్పుల విరమణను పొడిగించాల్సిన అవసరం కూడా రాకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "నాలుగు వారాల బాంబు దాడులు, శక్తిమంతమైన దిగ్బంధనం వల్లే ఇరాన్ ఇప్పుడు మెత్తబడింది" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గత చర్చల్లో ఇరాన్ అణు కార్యక్రమాలపై ప్రతిష్టంభన ఏర్పడింది. ఇరాన్ తన అణు కార్యకలాపాలను 20 ఏళ్ల పాటు నిలిపివేయాలని అమెరికా ప్రతిపాదించగా, ఇరాన్ మాత్రం 3 నుంచి 5 ఏళ్ల విరామానికి మొగ్గు చూపినట్లు తెలిసింది. అయితే తాజాగా, తమ యురేనియం నిల్వల్లో కొంత భాగాన్ని దేశం వెలుపలకి పంపేందుకు టెహ్రాన్ అంగీకరించినట్లు తెలుస్తోంది.

ఈ చర్చల్లో మధ్యవర్తిత్వం వహించిన పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్‌లను ట్రంప్ ప్రశంసించారు. ఒప్పందం ఇస్లామాబాద్‌లో జరిగితే తాను కూడా హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇదే సమయంలో ఇరాన్ విషయంలో పోప్ లియో వైఖరిపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఇరాన్ చేతిలో అణ్వాయుధం ఉండకూడదని పోప్ అర్థం చేసుకోవాలి. ఆయన ఏమైనా చెప్పవచ్చు, కానీ నేను దానితో ఏకీభవించను" అని ట్రంప్ అన్నారు. వచ్చే వారంతో కాల్పుల విరమణ గడువు ముగియనుండగా, ఒకవేళ ఒప్పందం కుదరకపోతే మళ్లీ దాడులు తప్పవని ఆయన హెచ్చరించారు.

### డీలిమిటేషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలి :

# మోదీ సర్కార్‌కు విపక్షాలు డిమాండ్

డీలిమిటేషన్ బిల్లును విపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్ల సంఖ్యను మార్చకుండా, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాయి. అలాగే నియోజకవర్గాలను పునర్విభజన బిల్లు కుట్రతో నిండి ఉందని ఆరోపిస్తున్నాయి. దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లను వేగంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో గురువారం ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులపై శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు స్పందించాయి.

**ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయాలనుకుంటున్నారు**

ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల (543) సంఖ్యను మార్చకుండానే, 2023లో తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించి, రాజ్యాంగ (131వ సవరణ) బిల్లును ఉపసంహరించుకోవాలని అన్నారు. అలా చేస్తే మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ అమలుకు ప్రతిపక్షాలు మద్దతు ఇస్తాయని తెలిపారు. మహిళలకు రిజర్వేషన్ల పేరిట మోదీ సర్కార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయాలనుకుంటుందని, దాన్ని తాము అనుమతించబోమన్నారు. "2023 నాటి మహిళా రిజర్వేషన్ల చట్టం నోటిఫికేషన్ నిన్న రాత్రి వెలువడింది. మోదీ సర్కార్ మహిళా సాధికారత గురించి మాట్లాడుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద్రమే జాప్యం చేసింది" అని పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు.

**రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని కుట్ర**

మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుతో పాటు నియోజకవర్గాల పునర్విభజన బిల్లును చాలా చాకచక్యంగా మోదీ సర్కార్ తీసుకొచ్చిందని ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయాలని చూస్తోందని అన్నారు. అంతేకాకుండా బీజేపీ, ఆర్ఎస్ఎస్ తమ అజెండాను అమలు చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. "మహిళా రిజర్వేషన్ల బిల్లులో నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని చాలా తెలివిగా చేర్చారు. ఈ రెండూ పూర్తిగా వేర్వేరు అంశాలు. మహిళా రిజర్వేషన్ బిల్లు గతంలోనే ఆమోదం పొందింది. ఆ సమయంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే ఓబీసీ మహిళలకు కూడా రిజర్వేషన్ ఇవ్వాలని మేము డిమాండ్ చేశాం. కానీ అది జరగలేదు. మహిళా రిజర్వేషన్ అంశాన్ని కేవలం ప్రచార ఆర్భాటం కోసమే మోదీ ప్రభుత్వం ముందుకు తీసుకువస్తోంది.

**ఈ బిల్లు భారీ కుట్రతో నిండి ఉంది : తమిళనాడు సీఎం స్టాలిన్**

లోక్‌సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని, అధికారాన్ని తగ్గించేందుకు డీలిమిటేషన్ బిల్లు 2026ను తీసుకొచ్చారని, ఇందులో భారీ కుట్ర ఉందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. ఈ డీలిమిటేషన్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లు ప్రస్తుత రూపంలో పూర్తి మోసం తప్ప మరేమీ లేదన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన డీలిమిటేషన్ కమిషన్ ద్వారా భారతీయ జనతా పార్టీ తమకు నచ్చిన రీతిలో నియోజకవర్గాలను పునర్విభజన చేసుకునేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తోందని ఆరోపించారు.

ఈ నల్ల చట్టం ఒక పెద్ద కుట్రతో నిండి ఉందని మండిపడ్డారు. తమ ఆవేదనను లెక్కచేయకుండా అహంకారంతో డీలిమిటేషన్ చేస్తే తమిళనాడులో కేంద్రం తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని స్టాలిన్ హెచ్చరించారు.

## షేక్ హసీనాను బంగ్లాకు అప్పగించే అంశాన్ని సమీక్షిస్తున్నాం : భారత్

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలంటూ ఆ దేశం నుంచి వచ్చిన అధికారిక అభ్యర్థనపై భారత్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ అంశంపై చట్టపరమైన, న్యాయ మార్గాల ద్వారా సమీక్షిస్తున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. బంగ్లాలో నెలకొన్న అనేక నాటకీయ రాజకీయ మార్పుల అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వంతో తన భాగస్వామ్యాన్ని స్థిరీకరణకు భారత్ ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "ప్రస్తుతం కొనసాగుతున్న న్యాయ, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల్లో భాగంగా బంగ్లాదేశ్ అభ్యర్థనను పరిశీలిస్తున్నాం. ఈ విషయంపై సంబంధిత వర్గాలు అన్నింటితో నిర్మాణాత్మకంగా చర్చలు కొనసాగిస్తాము. అన్ని పరిణామాలను మేము చాలా నిశితంగా గమనిస్తున్నాం. కొత్త ప్రభుత్వంతో నిర్మాణాత్మకంగా కలిసి పనిచేయడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే భారత్ ఆకాంక్షను విదేశాంగ మంత్రి ఇప్పటికే చెప్పారు. వాణిజ్యం, ఇంధనం, ప్రాంతీయ భద్రత రంగాల్లో సహకారం కోసం కొత్త ప్రతిపాదనలను అన్వేషించడానికి అధికారిక మార్గాలను ఉపయోగించుకోవడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై ఇరు దేశాల దృక్పథాలను ఏకీకృతం చేయడానికి త్వరలోనే అధికారిక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. అటు హసీనా అప్పగింతపై ప్రతిష్టంభన ఉన్నప్పటికీ భాగస్వామ్యం పటిష్టంగా కొనసాగుతుంది."

## దక్షిణాదికి అన్యాయం జరగదు.. రేవంత్ ఫార్ములా వెనుక అసదుద్దీన్: కిషన్ రెడ్డి

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణలో సాగుతున్న ప్రచారాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో మీడియా ముఖంగా మాట్లాడిన ఆయన... ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ 'నార్త్ వర్సెస్ సౌత్' వివాదాన్ని సృష్టించేందుకు విపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ప్రధాని మోదీ సమన్యాయం చేస్తారని, జనాభా ప్రాతిపదికన సీట్ల విభజన జరిగినా దక్షిణాది ప్రాధాన్యత తగ్గబోదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏపీలో సీట్లు 25 నుంచి 38కి, తెలంగాణలో 17 నుంచి 26కు, తమిళనాడులో 39 నుంచి 59కి పెరిగే అవకాశం ఉందని ఆయన గణాంకాలను వివరించారు. మరోవైపు, మహిళా రిజర్వేషన్ బిల్లుపై కూడా కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మజ్లిస్ పార్టీ తన సీట్లు ఎక్కడ పోతాయో అన్న భయంతో మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తోందని, ఆ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన హైబ్రిడ్ ఫార్ములా అసలు ఆయనది కాదని, అది అసదుద్దీన్ ఓవైసీ వెనుక ఉండి చెప్పించిన ఫార్ములా అని ఆయన ఆరోపించారు. కేవలం హైదరాబాద్‌లో ఎక్కువ ఆదాయం వస్తుందని అక్కడ సీట్లు పెంచమంటారా? అని ప్రశ్నించిన ఆయన... డబ్బున్న చోట ఓటు విలువ ఎక్కువగా ఉండాలని కోరుకోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యం అని నిలదీశారు. మహిళలను అణగదొక్కే రాజకీయాలకు ఎంఐఎం కేంద్ర బిందువుగా మారిందని, విపక్షాలన్నీ కలిసి మహిళా నాయకత్వాన్ని అడ్డుకుంటున్నాయని ధ్వజమెత్తారు.

## తేజస్వి సూర్యపై చర్యలు తీసుకోవాలంటూ పొన్నం లేఖ..

తెలంగాణ అస్తిత్వంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యల దుమారం ఇప్పుడు న్యాయపరమైన మలుపు తిరిగింది. పార్లమెంట్ వేదికగా తెలంగాణ ఏర్పాటును భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చిన తేజస్విపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డికి లేఖ రాశారు. అయితే, ఈ లేఖపై స్పందించిన డీజీపీ, చట్టసభల పరిధిలో జరిగే చర్చలపై పోలీసులకు ఉండే పరిమితులను స్పష్టం చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యులు మాట్లాడిన అంశాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసు విభాగానికి ఉండదని ఆయన తేల్చిచెప్పారు. మరోవైపు, మంత్రి పొన్నం ప్రభాకర్ మాత్రం తన పోరాటాన్ని ఆపడం లేదు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఇంతలా కించపరుస్తుంటే రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నోరు మెదపకపోవడం శోచనీయమని ఆయన మండిపడ్డారు. డీలిమిటేషన్‌పై జరిగిన చర్చలో తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు కోట్లాది మంది తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచాయని, ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, ఒక ప్రాంత చరిత్రను కించపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలను ప్రభుత్వం నట్టేట ముంచింది: కవిత

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల దాడిని కల్వకుంట్ల కవిత మరింత ఉధృతం చేశారు. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలను ప్రస్తుత ప్రభుత్వం నట్టేట ముంచిందని ఆమె ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన కవిత, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోగా పీఆర్సీ అమలు చేస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించిన ఆమె, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న వాగ్దానాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల ప్రాథమిక అవసరాలైన హెల్త్ స్కీం, వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ వంటి అంశాల్లోనూ తీవ్ర జాప్యం జరుగుతోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రిటైర్మెంట్ బకాయిల కోసం వృద్ధాప్యంలో ఉద్యోగులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఐదు వాయిదాల కరవు భత్యం ఊసే లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ అని ఆమె ధ్వజమెత్తారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు నేడు రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు చేపట్టే నిరసన ప్రదర్శనలకు తెలంగాణ జాగృతి తరపున తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆమె ప్రకటించారు. న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తాము అండగా ఉంటామని స్పష్టం చేస్తూ, ఇప్పటికైనా ప్రభుత్వం మొండివైఖరి వీడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఇండి కూటమి వ్యతిరేకం: అమిత్ షా

ఓటర్లలో సమతూకం సాధనకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. అయితే, లోక్‌సభ సభ్యుడు తన విధులు సమర్థంగా నిర్వహించేందుకు ఇది తోడ్పడుతుందని, అందుకే ఈ రాజ్యాంగ సవరణకు పూనుకున్నామని షా పేర్కొన్నారు. అయితే, మల్కాజ్‌గిరి, దిల్లీ, బెంగళూరు, ఘాజియాబాద్‌లో 20 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని, డీలిమిటేషన్ తర్వాత ఆయాచోట్ల సీట్లు పెరుగుతాయని షా తెలిపారు. డీలిమిటేషన్ వల్ల ఇటు సభ్యులకు, అటు ప్రజలకు ప్రయోజనం జరుగుతుంది ఆయన చెప్పారు. మహిళలకు మేలు చేసే బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారని అమిత్ షా ప్రశ్నించారు. మహిళా సాధికారత దిశగా చేసే పనులకు ఎందుకు మద్దతివ్వడం లేదన్నారు. అయితే, వచ్చే ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేసేలా ముందుకెళ్తున్నామని తెలిపారు. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్ర వ్యత్యాసం ఉందని, ఒకచోట 39 లక్షల ఓటర్లు ఉంటే, మరోచోట 60 వేల ఓటర్లు ఉన్నారన్నారు. ఒక ఎంపీ లక్షల మంది ప్రజల సమస్యలను ఎలా ఆలకించగలరని షా ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపుదలను కూడా వ్యతిరేకిస్తున్నారని షా చెప్పుకొచ్చారు. లోక్‌సభ ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రసంగించారు. రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, యూటీ చట్టాల సవరణ బిల్లులపై చర్చ ముగిసిన నేపథ్యంలో సవరణ బిల్లులపై అమిత్‌షా మాట్లాడారు. నియమ, నిబంధనలకు అనుగుణంగా సభ జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సభలో 56 మంది మహిళలు ఉండటం సంతోషంగా ఉందని షా అన్నారు. మహిళా బిల్లుపై ఇండి కూటమి సభ్యుల్లో చాలామంది మాట్లాడారని, అయితే ఈ బిల్లును ఇండి కూటమి సభ్యులు వ్యతిరేకించారని షా వ్యాఖ్యానించారు.

# గోల్డెన్ అవర్ లో ప్రాణాలను కాపాడవచ్చు

### గోల్డెన్‘ సమయంలో సరైన చికిత్స అందించాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**(జనగామ ఏప్రిల్ 17 తెహెల్కా న్యూస్)**రోడ్ ప్రమాదాల సమయంలో డ్రైవర్లు ‘గోల్డెన్ అవర్‘ మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షతగాత్రులకు అవసరమైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాఅన్నారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ‘అరైవ్ - అలైవ్‘ కార్యక్రమం నేపథ్యంలో శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో “గోల్డెన్ అవర్“ అంశంపై డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు భయపడి అక్కడి నుంచి వెళ్లిపోకుండా, బాధితులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి, దగ్గరలోని ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల్లో “గోల్డెన్ అవర్ ఎంతో కీలకమని, ఆ సమయంలో సరైన చికిత్స అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.అలాగే ఏదైనా ప్రమాదాన్ని చూసిన వ్యక్తులు వెంటనే స్పందించి, ప్రాథమిక చికిత్స (జూ=) అందించడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చన్నారు. ప్రమాదం చేసి పారిపోవడం తీవ్రమైన నేరమని, భారతీయ న్యాయ సంహిత (దీచీూ) ప్రకారం కఠిన శిక్షలు అమల్లో ఉన్నాయన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని, ప్రమాదం గమనించిన వారు అక్కడే ఉండి పోలీసులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి బాధ్యత అని వివరించారు.ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే వారికి ప్రభుత్వం అమలు చేస్తోన్న “రాహవీర్”, “పీఎం రాహత్“ పథకాల ద్వారా ప్రోత్సాహకాలను అందిస్తోందని, ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బాధితులను రక్షించడం ఒక మానవతా ధర్మమని, ఆ సమయంలో సహాయం చేయడం వల్ల మన ద్వారా దేవుడే ఆ పని చేయిస్తున్నాడని భావించాలన్నారు. అంబులెన్స్ సేవలను నిర్వహిస్తోన్న ఈఎంఆర్ఐ (జువీ=×) మార్గదర్శకాలను పాటిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించటం ద్వారా ప్రాణాలను కాపాడాలని కలెక్టర్ కోరారు.

అనంతరం డీసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ.. ప్రజలు సురక్షితంగా ప్రయాణించి తమ గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలన్న లక్ష్యంతో “అరైవ్ అలైవ్” కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే రోడ్డు ప్రమాదాల్లో అధిక సంఖ్యలో ప్రాణ నష్టం చోటు చేసుకుంటోందని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అందువల్ల ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వెనుక కూర్చునే వ్యక్తులు కూడా ఖచ్చితంగా హెల్మెట్ వినియోగించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు “గోల్డెన్ అవర్” అత్యంత కీలకమని, ఆ సమయంలో చాకచక్యంగా స్పందించి, గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలను కాపాడవచ్చని వివరించారు.అదే విధంగా, బాధితులకు “పీఎం రాహత్ పథకం” ద్వారా ఆరోగ్య భద్రత కల్పిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం బయటకు వెళ్లిన ప్రతి వ్యక్తి సురక్షితంగా తిరిగి ఇంటికి చేరడం అని, మానవ తప్పిదాలను నివారించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, అవసర సమయంలో తోటి వారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని కోరారు.తదనంతరం ఏసిపి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల సమయంలో “గోల్డెన్ అవర్” అత్యంత ప్రాముఖ్యత కలిగిన సమయమని తెలిపారు. ఆ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే ఒక ప్రాణాన్ని కాపాడవచ్చని అన్నారు. ప్రమాదంలో గాయపడిన వ్యక్తులకు తక్షణమే సహాయం అందించి, అవసరమైతే సీపీఆర్‌చేయడం ద్వారా వారి ప్రాణాలను నిలబెట్టవచ్చని వివరించారు.

ప్రతి ఒక్కరూ ప్రాథమిక చికిత్స గురించి అవగాహన కలిగి ఉండటం అవసరమని పేర్కొన్నారు. అదే విధంగా పాఠశాల బస్సుల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అంతకుముందు రోడ్ ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న క్షతగాత్రులను గోల్డెన్ అవర్ లో సీపీఆర్ చేసే విధానాన్ని వైద్యాధికారులు రవి కృష్ణ, సరిత, అలాగే 108 సేవలపై 108 ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ రాము, అదే విధంగా రాహవీర్ పథకం, పీఎం రాహత్ పథకాలపై ఐఆర్ఏడీ డీఎం (ఎన్ఐసి) టీ. శివ ప్రసాద్ డ్రైవర్లకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి, పూర్తి అవగాహన కల్పించారు.అనంతరం లారీ, ఆటో అసోసియేషన్ సభ్యులు, పాఠశాల బస్, ఆటో, లారీ డ్రైవర్లకు లైసెన్స్ లను అందించారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ పండరి చేతన్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి మల్లిఖార్జున రావు, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్, వైద్యాధికారులు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, ఆటో, లారీ, బస్ డ్రైవర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని సింగన్నగూడెం వద్ద నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ సమీక్షా సమావేశం.





**యాదాద్రి భువనగి తేహెల్క న్యూస్:**భువనగిరి పట్టణంలోని సింగన్న గూడెం వద్ద నిర్మిస్తున్నడబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంమరియుమౌలి క సదుపాయాల అభివృద్ధి పనుల పై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వ హించబడింది.ఈ సమావేశానికి భువనగిరి శాస నసభ్యులు కుంభం అనిల్ కుమా ర్ రెడ్డి హాజరై.డబుల్ బెడ్‌రూంఇళ్ల నిర్మాణపను లు ప్రధానంగా పూర్తయ్యాయని, అయితే మౌలిక సదుపాయాల ఏ ర్పాట్లను,మిగిలిన పనులనుత్వర గా పూర్తి చేసి,లబ్ధిదారులకు ఇళ్ల ను అందించేలా చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రత్యేకంగా రోడ్లు,డ్రైనేజ్ వ్యవస్థ, తాగునీటి సరఫరా,విద్యుత్ వంటి సదుపాయాలను సమగ్రంగా పూర్తి చేసి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లు తలెత్తకుండా చూడాలని సూ చించారు.నిర్మాణంలో ఉన్న ట్యాంక్ పనుల ను పరిశీలించి పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ లేకుండా,ప్రతిఅంశా న్ని పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతం గా పూర్తి చేయాలని అధికారుల ను ఆదేశించారు.

ప్రజలకు ఇళ్ల పంపిణీకి ముందు అన్ని సదుపాయాలు పూర్తి చేసి సిద్ధంగా ఉండేలా ముందస్తు చర్య లు తీసుకోవాలని,ఎక్కడైనా సమ స్యలు ఉన్నట్లయితే వెంటనే పరి ష్కరించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రభుత్వ సంకల్పానికి అనుగుణం గా ప్రజలకుమెరుగైనవసతి కల్పిం చడమే లక్ష్యమని ఆయన పేర్కొ న్నారు.ఈ సమీక్షా సమావేశంలో సంబం ధిత శాఖల అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలి.





### సిఐటియు జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు

### మాయ కృష్ణ డిమాండ్.

**యాదాద్రి భువనగిరి.తేహెల్క న్యూస్:**తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సం స్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికు లకు మరియు ఇతర పేర్లతో పని చేస్తున్న కార్మికులందరికీ రెగ్యులర్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు.

జిల్లా కేంద్రంలోని విద్యుత్ ఆఫీసు లో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె పదవరోజు సిఐటి యు తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మాయ కృష్ణ మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్రంలో నాడు టిఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చాక అప్పటివ రకు సబ్ స్టేషన్ లో ఆపరేటర్స్ గా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్ వర్క ర్ గా పేరు మార్చుతూ గ్రేడ్ 1, గ్రేడ్ 2,గ్రేడ్ 3,గ్రేడ్ 4లుగా విభజించి త రతమ తేడాలతో వేతనాలు చెల్లి స్తూ ప్రభుత్వం వీరితో వెట్టి చేయిం చుకుంటుందని అన్నారు. ఒకే స్వ భావం కలిగిన పనిని రెగ్యులర్ ఉద్యోగి మరియు ఆర్టిజన్ వర్కర్ పనిచేస్తున్నప్పటికీ,రెగ్యులర్ఉద్యో గికి ఇస్తున్న వేతనం గాని,సౌకర్యా లు గాని ఆర్టిజన్ వర్కర్ కు అంద డం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్ వర్కర్ కు రెగ్యులర్ సర్వీస్ రూల్స్ అమలు చేసి వారికి న్యాయం చే యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో కార్మికులకు ప్రా తినిధ్యం వహిస్తున్న వివిధ కార్మిక సంఘాలు రాష్ట్రంలో జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి)గా ఏర్పడి, జెఎసి ద్వారా వివిధ రూపాలలో ఆందోళనలు,పొరాటాలు చేసి ప్ర భుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ సమస్య పరిష్కారం కానందున ఈనెల 8 నుండి విద్యుత్ సంస్థలో పనిచేస్తు న్నటువంటి ఆర్టిజన్ కార్మికులంద రూ నిరవధిక సమ్మెలోకి వెళ్లారని వారన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన



**(నల్గొండ ఏప్రిల్ 17 తెహెల్కా న్యూస్)** రాష్ట్ర కార్యవర్గంలో తీసుకున్న నిర్ణయం మేరకు జేఏసీ చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం, తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల ఆధ్వర్యంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రధాన డిమాండ్ల పరిష్కారానికై ఈరోజు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) నల్గొండలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించటం జరిగింది.

ఈ నిరసన కార్యక్రమంలో ప్రధాన డిమాండ్లు

ప్రధాన డిమాండ్లుతెలంగాణ రెండవ పిఆర్సి శివ శంకర్ కమిటీ నుంచి తెప్పించుకొని 51% ఫిట్మెంట్ తో అమలుపరచాలి.ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలి. 13వేల కోట్ల పైచిలుకు ఉన్న ఉద్యోగుల మరియు పెన్షనర్ల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒకేసారి విడుదల చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సి పి ఎస్ రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు పట్ల ఈరోజు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సుంకరి రాజారామ్ తెలిపారు.

### నారీ శక్తి వందన్'కు మద్దతివ్వండి.

### బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, పట్నం కపిల్.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**మహిళా సాధికారతలో భాగంగా కేంద్ర ప్రభుత్వంతీసుకువచ్చిన ‘నా రీ శక్తి వందన్ అధినియం’చట్టంపై అవగాహన కల్పిస్తూ భారతీయ జనతా యువమోర్చా భువనగిరి పట్టణశాఖ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ ఆధ్వర్యంలో భువనగిరి వి విధ కళాశాలలో సంతకాల సేకర ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు,నారీ శక్తి వందన్ అధి నియం భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ పట్నం కపిల్ మాట్లాడు తూ...చట్టసభల్లో మహిళలకు33 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రా త్మకమని,ఇదిరాజకీయాల్లో మహి ళల భాగస్వామ్యాన్ని మరింత పెం చుతుందని పేర్కొన్నారు. మహిళలు నిర్ణయాధికారంలోకి వచ్చినప్పుడే దేశం మరింత అభి వృద్ధి చెందుతుందని అన్నారు. మహిళలకు పార్లమెంట్,విధాన సభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాని నరేంద్ర మో దీ సంకల్పాన్ని బలపరుద్దామని విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్‌లోమహి ళా రిజర్వేషన్ సవరణ బిల్లు ప్రవే శపెట్టడం భారత ప్రజాస్వామ్యం లో చారిత్రక ఘట్టమని ఆయన అభిప్రాయపడ్డారు.నారీ శక్తి వంద న్ అధినియం మహిళా సాధికార తతో పాటు దేశ ఉన్నతికి దోహద పడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా బిల్లుకు మ ద్దతు తెలుపని రాజకీయ పార్టీల కు నాయకులకు దేశ మహిళలు కచ్చితంగా బుద్ధి చెప్తారని ప్రభు త్వంలో,పరిపాలనలో,చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగిన ప్పుడే నిజమైన ప్రగతిసాధ్యమవు తుందని నమ్ముతున్నట్లు వ్యాఖ్యా నించారు. భరతమాతను పూజించే దేశంగా నారీ శక్తికి వందనం పలుకుదామ ని ప్రతి ఒక్కరూ ఈ చట్టానికి మద్ద తు తెలిపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు వంగేటి సుచరిత,బండారు స్వర్ణ లత లు నారీ శక్తి వందన్ అధిని యం'చట్టంపై అవగాహన కల్

### కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్, మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం సంయుక్త ఆధ్వర్యంలో ఆర్థో స్పెషలైజేషన్‌తో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..



**హైదరాబాద్ : ఏప్రిల్ 17;**కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్, మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం సంయుక్త ఆధ్వర్యంలో కిమ్స్ సన్‌షైన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీధర్ కస్తూరి, కిమ్స్ సన్‌షైన్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ చందర్ తేజావత్, సీఓఓ డాక్టర్ సుధాకర్ జాదవ్ లతోపాటు ప్రత్యేక వైద్యులతో కలిసి శుక్రవారం కాచిగూడ లోని మున్నూరుకాపు (కాపు) విద్యార్థి వసతిగృహంలో ఆర్థో స్పెషలైజేషన్‌తో ఒక ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రజల ఎముకలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే లక్ష్యంతోనే ఈ ఉచిత క్యాంపు ఏర్పాటు చేసినట్లు కిమ్స్ సన్ షైన్ డైరెక్టర్ శ్రీధర్ కస్తూరి వెల్లడించారు. రోగులకు బీపీ, షుగర్, బీఎండీ వంటి సేవలను ఉచితంగా పరీక్షలు చేసినట్లు ఆయన తెలిపారు. కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ నిర్వహించిన పది నెలల సుదీర్ఘ వైద్య శిబిరాలలో ఇది రెండవదన్నారు. మున్నూరుకాపు విద్యార్థి నివాస గృహం ట్రస్ట్ డీడ్ లక్ష్యాలకు అనుగుణంగా ఉన్న ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందిస్తామని మున్నూరుకాపు విద్యార్థి నివాస గృహం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంజనా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ శిబిరంలో కిమ్స్ సన్‌షైన్ డాక్టర్ గాయత్రి, నర్సింగ్ సిబ్బంది ఆర్య, నీను, బిఎంఎస్ మోహన్, అసిస్టెంట్ మేనేజర్స్ ఉదయ్, సురేష్, వ్యవస్థాపక ట్రస్టీల కుటుంబ సభ్యులు దడువై రాఘవేందర్, ఏనుగుల మాణిక్ ప్రభు, ఆకుల పాండురంగారావు, మంద సూర్యప్ర కాష్, రాధాకృష్ణ, డా.రామచందర్, డా. అనురాధ, పెద్ద ఎత్తున రోగులు పాల్గొన్నారు.



ఖమ్మం జిల్లా కృష్ణాపురం గ్రామం సత్తుపల్లి మండలం గ్రామానికి చెందిన గుప్త నవిత అను మహిళ అప్పులు ఎక్కువ ఆర్థిక సమస్యలతో బాధపడుతూ ఎవరికి చెప్పకుండా మానసికంగా బాధపడుతూ ఉండేది ఈ క్రమంలో తేదీ: 16. 4. 2026 రోజున తన ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా బయలుదేరి జనగామాకు వచ్చి జనగాం పట్టణం ఏకశిలా డిగ్రీ కాలేజ్ దగ్గరలో మూలకోట పాస్ పురుగుల మందు తాగి చనిపోయినది అని దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన జనగామ పోలీసులు

# జనగామ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం




రాత్రి సమయములలో దొంగతనములకు పాల్పడుతున్న దొంగలను అరెస్ట్‌చేసిన జనగామ పోలీసులుఅరెస్ట్ చేయబడిన నిందితుల పేర్లుగరిపల్లి సత్యనారాయణ తండ్రి జగన్నాధం, వయసు: 47 సం‘లు, కులంముదిరాజ్ :, వృత్తి :
డెకరేషన్ వర్క్, నివాసం కొండాపూర్ : గ్రామం, మిరుదొడ్డి సిద్దిపేట్ జిల్లా (మం), ప్రస్తుతంనివాసం హరీనగర్, రామ్ నగర్, ముషీరాబాద్ హైదరాబాద్,గౌడుగు నాగరాజు తండ్రి రాజమల్లు, వయసు: 38 సం లు, కులంముదిరాజ్, వృత్తి: డెకరేషన్‌వర్క్, నివాసం: రామంచ గ్రామం చిన్నకోడూరు మండలం, సిద్దిపేట జిల్లా, ప్రస్తుత నివాసం న్యూఅచ్చ నగర్, రాంనగర్, ముషీరాబాద్, హైదరాబాద్.రాగాదె వెంకట సాయిలు తండ్రి వెంకయ్య, వయసు: 44 సం. లు, కులం: మాదిగ, వృత్తి: ప్రైవేట్ టీచర్,
=/శీ ఎర్రబెల్లిగూడెం గ్రామం, నెల్లికుదురు మండలం, మహబూబాబాద్ జిల్లా ప్రస్తుతం: కృష్ణబావి కాలనీ,గుండ్లగడ్డ, జనగామ.నిందితుల నుండి స్వాధీనం వస్తువుల వివరాలు:- రెండు బంగారు చైన్లు 15.674గ్రాములు
ఒక బంగారు ముద్ద (బిస్కెట్) 5.024 గ్రాములు,
ఒక జత బంగారు చెవి కమ్మల బుట్టలు 7.513 గ్రాములు
ఒక జత బంగారు చిన్న చెవి కమ్మలు 0.354 గ్రాములు
మొత్తం బంగారు బరువు అందాజా 28.565 గ్రాములు కలవు ఔఋతీం. 4,50,000Modus Operendi(దొంగతనాలను ఎంచుకున్న తీరు)నిందితులు ఇద్దరు హైదరాబాద్ కు చెందిన వారు. వీరు డెకరేషన్ పని చేసుకుంటూ జీవనముసాగిస్తున్నారు. గతములో నిందితుడు గరిపల్లి సత్యనారాయణ పై ముషీరాబాద్ ఏరియాలో,దీ నగర్,మల్కాజ్గారి, సిద్దిపేట్ మరియు జద్చర్ల పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు కాగా చంచలగూడ, చర్లపల్లిసిద్దిపేట్, సంగారెడ్డి, మహబూబ్ నగర్ జైళ్లకు వెళ్ళినాడు. నిందితుడు గరిపల్లి సత్యనారాయణవిని చేస్తున్న క్రమంలో గౌడుగు నాగరాజు అనే అతను కూడా పరిచయమైతాడు. వారిద్దరు కలిసి
తాగుడుకు బానిసై ఎలాగైనా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో ఇద్దరుదొంగతనం చేయాలని నిశ్చయించుకొని, తేదీ 16.04.2026 రోజున రాత్రి సికింద్రాబాద్ నుండి గుర్తుతెలియని ట్రైన్ లో బయలుదేరి జనగామలో దిగి మరల ఏదైనా దొంగతనం చేద్దామని రైల్వే స్టేషన్ పరిసరప్రాంతాలలో తిరిగి దొంగతనము చేయుటకు వీలు కాకపోవడంతో మరల రైల్వే స్టేషన్ కు రావడంతో,అక్కడ పెట్రోలింగ్ చేస్తున్న జనగామ పోలీసులను చూసి పారిపోవుచుండగా జనగామ పోలీసులు వారినిపట్టుకొని విచారించగా వారు జనగామ లోని గుండ్లగడ్డ లో చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరిగింది.ఇట్టి విషయమై జనగామ పోలీసేస్టేషన్లో కేసు నమోదు కాగ గౌరవ DCP Jangaon రాజమహేంద్రనాయక్ సూచనల మేరకు, శ్రీ ౹ఖుఅవతీవ Chetan Nitin. IPS .ACP జనగామ, Inspector Jangaon. P. Sathyanarayana Reddy పర్యవేక్షణలో, ఈరోజు ఉదయం సుమారు 05:30 గంటల సమయంలో SI M.Bharath తనసిబ్బందితో రైల్వేస్టేషన్ ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగానిందితులు రైల్వేస్టేషన్లో అనుమానస్పదముగా ఉండగా SI. M. Bharath తన సిబ్బందితో నిందితులనుపట్టుకొని విచారించగా వారు చేసిన నేరము పైన తెల్పిన విదముగా ఒప్పుకున్నారు.పై నేరలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన Jangaon Inspector PSathyanarayana Reddy□ Sub□Inspector of Police M□Bharath□ కానిస్టేబుల్లు, B. Karnakar. N. Sagar. B.Krishna. K.Anil Kumar. G.Ramesh MD□ Salman AAO లుఉన్నారు. వారినిగౌరవ కమిషనర్ ఆఫ్ పోలీసు వరంగల్ అభినందించినారు.సూచనలు:౧ ఇంటి నుండి ఊరికి వెళ్తున్నప్పుడు ఎక్కువ మొత్తంలో బంగారు ఆభరణాలు మరియువిలువైన వస్తువులు ఇంట్లో పెట్టి వెళ్లకూడదు.
ఎవరైన ఊరికి వెళ్ళినచో పోలీసు వారికి సమాచారము తెలియచేయగలరు.౧ ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనబడినచో పోలీసు వారికి సమాచారము ఇవ్వవలేను. అత్యవసర పరిస్థితులలో DIAL 100 కు కాల్ చేయవలెను.జనగామ పోలీస్

# జూన్ 2లోపు పీఆర్‌సీ ప్రకటించాలి

## -రంగారెడ్డి జిల్లా జేఏసీ హెచ్చరిక.




**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 17 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు,ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారానికి రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ ( టిజిఈజెఏసి) సమరశంఖం పూరించింది.జిల్లాలోని అన్ని మండల,డివిజన్ మరియు జిల్లా కేంద్రాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు,కార్మికులు, పెన్షనర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు.2వ పీఆర్‌సీ కమిటీ ఏర్పాటై 30 నెలలు గడిచినా నివేదిక వెలువడకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే నివేదికను విడుదల చేసి, 51% ఫిట్‌మెంట్‌తో జూన్ 2వ తేదీలోపు 2వ పీఆర్‌సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.13,000 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.అలాగే ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను వెంటనే అమల్లోకి తీసుకువచ్చి,ఉద్యోగులు మరియు పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు.
ప్రస్తుతం అమల్లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా 01/09/2004కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయాలని పేర్కొన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 15.25 లక్షల ఉద్యోగులు, పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నాలుగు ప్రధాన డిమాండ్లతో పాటు మరో 64 పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జేఏసీ కోరింది. లేకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించింది.ఈ సందర్భంగా టిజిఈజెఏసి నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి మెమోరాండం సమర్పించి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ కే.రామారావుతో పాటు పలువురు నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# కుళాయి తిప్పి నీరు త్రాగి మళ్లీ బంద్ చేసిన వానరం




**---నీరు వృధా కాకూడదనే కోతి తపన ఆదర్శం**

**---కోతికి ఉన్న ఆలోచన పాలకులకు లేదా?**

**మంత్రాలయం తెహెల్కా న్యూస్ :** మంత్రాలయం

మంత్రాలయం మండల కేంద్రం లో ఎండల తీవ్రతకు మనుషులే కాదు జంతువులు పక్షులు నీటి దాహంతో తహతహలాడుతాయి. శుక్రవారం నీటి దాహంతో ఒక వానరం స్థానిక రాఘవేంద్ర నగర్ కాలనీలోని ఒక ఇంటి బయట ఉన్న నీటి కొళాయిని చేత్తో తిప్పుకొని నీరు త్రాగి దాహం తీర్చుకుంది. మళ్లీ కుళాయిని తిప్పి నీరు బందు చేసిన దృశ్యం కనిపించింది. నీటిని వృధా చేయకుండా నీటి సంరక్షణ ఎంతో ముఖ్యమని భావించిన కోతి మనుషులకు ఆదర్శంగా నిలిచింది. వానరం నుంచే మనిషి వచ్చాడని చరిత్ర చెబుతున్నప్పటికీ కోతలకు ఉన్న జ్ఞానం మనుషులకు లేక నీటిని వృధా చేసి అదే నీరు లేని సమయంలో ఆరాట పడడం రివాజగా మారింది. వర్షా కాలంలో కురిసిన వానలకు జలాశయాలు కళ కళ లాడుతున్నప్పటికీ నీటి నిల్వ భవిష్యత్తుకు అవసరం అనే ఆలోచన లేక పాలకులు వృధాగా సముద్రంలోకి వదలేస్తున్నారు. నీటి నిల్వలు అవసరమని భావించకుండా స్టోరేజ్ చేసేందుకు ఎలాంటి చర్యలు చేపట్టకుండా వేసవికాలంలో నీటి ఎద్దడికి కారణం అవుతున్నారు. అంటే కోతికి ఉన్న జ్ఞానం పాలకులకు లేదనే విషయం అంగీకరించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికైనా కైనా కళ్లు తెరిచి వానరాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ప్రజలు కోరుతున్నారు.

# ఫ్రెండ్‌ను కలిసేందుకు వెళ్లి.. బురఖాలో ఇంటికి వచ్చిన కూతుర్ని చూసి షాకైన తల్లిదండ్రులు!

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో సభ్య సమాజం సిగ్గుపడేలా చేసే ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. మైనర్ బాలికలను లక్ష్యంగా చేసుకుని, ప్రేమ పేరుతో వలలో వేసుకుని, మత మార్పిడికి ఒత్తిడి తెస్తూ దారుణంగా అత్యాచారాలకు పాల్పడుతున్న ఒక గ్యాంగ్ బాగోతం బట్టబయలైంది. బాధితుల్లో ఒకరైన అశోక్‌నగర్ నివాసి, మరో ఇద్దరు బాలికలతో కలిసి బురఖా ధరించి ఇంటికి రావడంతో ఈ దిగ్భ్రాంతికరమైన విషయం వెలుగులోకి వచ్చింది.మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో సభ్య సమాజం సిగ్గుపడేలా చేసే ఒక దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. మైనర్ బాలికలను లక్ష్యంగా చేసుకుని, ప్రేమ పేరుతో వలలో వేసుకుని, మత మార్పిడికి ఒత్తిడి తెస్తూ దారుణంగా అత్యాచారాలకు పాల్పడుతున్న ఒక గ్యాంగ్ బాగోతం బట్టబయలైంది. బాధితుల్లో ఒకరైన అశోక్‌నగర్ నివాసి, మరో ఇద్దరు బాలికలతో కలిసి బురఖా ధరించి ఇంటికి రావడంతో ఈ దిగ్భ్రాంతికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. తమ కుమార్తెను ఆ స్థితిలో చూసి ఆ కుటుంబం తీవ్రంగా కుంగిపోయింది. మానవత్వాన్ని సిగ్గుపడేలా చేసిన ఈ ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.అశోక్ నగర్ జిల్లా పిప్రాయ్‌కి చెందిన ఒక మైనర్ బాలిక నాలుగు నెలల క్రితం రైల్వే స్టేషన్‌లో అల్తమాష్ అనే యువకుడిని కలిసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి, మాయమాటలతో ఆమెను భోపాల్‌కు తీసుకెళ్లిన అల్తమాష్, అక్కడ ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. కేవలం శారీరక వేధింపులతో ఆగకుండా, బాధితురాలిని ఇస్లాంలోకి మారాలని బలవంతం చేశాడు. ఆమె మెదడును పూర్తిగా మార్చివేసేలా నిరంతరం ప్రయత్నించాడని బాధితులు తన గోడు వెళ్లబోసుకుంది.
అశోక్‌నగర్ బాధితురాలు మరో ఇద్దరు బాలికలతో కలిసి బురఖా ధరించి తన స్వగ్రామానికి చేరుకోవడంతో ఈ రహస్యం బయటపడింది. హిందూ కుటుంబానికి చెందిన తమ కుమార్తె ఆ స్థితిలో ఉండటం చూసి తల్లిదండ్రులు దిగ్భ్రాంతికి గురయ్యారు. నిలదీసి అడగ్గా, ఆమె తనపై జరిగిన అఘాయిత్యాలను ఏకరువు పెట్టింది. దీంతో ఆవేదన చెందిన కుటుంబ సభ్యులు, హిందూ సంఘాల మద్దతుతో పోలీసులను ఆశ్రయించారు.
ఈ దారుణమైన చర్యలో అల్తమాష్ ఒక్కడే లేడని దర్యాప్తులో వెల్లడైంది. ఈ విచారణలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. అల్తమాష్‌తో పాటు అర్బాన్ ఖాన్, అహత్ ఖాన్ అనే మరో ఇద్దరు నిందితులు కూడా ఈ దారుణాల్లో భాగస్వాములని తెలిసింది. వారు భోపాల్‌కు చెందిన మరో ఇద్దరు మైనర్ బాలికలను కూడా ఇదే విధంగా మోసగించి, అత్యాచారాలకు పాల్పడుతూ, మత మార్పిడి కోసం చిత్రహింసలకు గురిచేశారు. ఒక పద్ధతి ప్రకారం అమాయకపు మైనర్ బాలికలను ట్రాప్ చేస్తున్న ముఠాగా పోలీసులు వీరిని గుర్తించారు.

# యూడిఐడి కార్డులను సద్వినియోగం చేసుకోవాలి:ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.



**ఎల్బీనగర్ ఏప్రిల్ 17,తేహేల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.**సుధీర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన యూడిఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం సుధీర్ రెడ్డి చేతుల మీదుగా పలువురు దివ్యాంగులకు ప్రత్యేక వైకల్యం గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అంగవైకల్యంతో బాధపడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న యుడిఐడి కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చైతన్యపూరి డివిజన్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,శివప్రకాష్,గ్రేటర్ హైదరాబాద్ దివ్యాంగుల అధ్యక్షులు మందా బిక్షపతి యాదవ్,ఎల్బీనగర్ మహిళా అధ్యక్షురాలు వర్కాల భాగ్యలక్ష్మి,సిద్ధం నర్సింగ్, పద్మ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి ఫార్మా భూముల వివాదం:బంటి మరియు బిఆర్ఎస్ నాయకులుఅరెస్ట్




యాచారం మండలం మేడిపల్లి ఫార్మా భూముల అంశం నేపథ్యంలో బిఆర్ఎస్ యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి)తో పాటు పలువురు ముఖ్య నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి మహేశ్వరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ ఘటనతో ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) మాట్లాడుతూ తమపై అవినీతి ఆరోపణలు చేస్తున్న మల్ రెడ్డి రంగారెడ్డి తక్షణమే సాక్షాలతో నిరూపించాలని డిమాండ్ చేశారు. “మేము అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉన్నాము. లేకపోతే 45 రోజుల్లోపు నిరూపించాలి. అది చేయలేకపోతే 46వ రోజున మీరు అవినీతిగా సంపాదించి మీ బినామీల పేర్లపై ఉన్న భూములను మేము దున్నుతాం” అని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,ఉప సర్పంచ్ జోరల రమేష్, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య, పోతర్ల అంబయ్య, మాజీ కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాదమోని ప్రభాకర్, నాగిరెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ నడికుడి రమేష్, మహేశ్వరం వార్డు సభ్యులు అవులకాడి శ్రీశైలం, షేక్ హాజం, మాజీ పట్టణ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్, దుద్దు క్రిష్ణ, మిద్దింటి సిద్దు, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# లోక్‌సభలో వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు.. మోదీ ప్రభుత్వం ఏం చేయబోతోంది?

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. మొత్తంగా 528 ఓట్లు పోలవగా.. అనుకూలంగా 298, ప్రతికూలంగా 230 మంది ఓటేశారు. ఈ బిల్లు నెగ్గాలంటే టు థర్డ్ మెజార్టీగా 352 ఓట్లు రావాల్సి ఉండగా.. 298 మాత్రమే రావడంతో.. బిల్లు వీగిపోయినట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. 131 రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి విపక్షాలు చారిత్రక తప్పిదం చేశాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. మొత్తంగా 528 ఓట్లు పోలవగా.. అనుకూలంగా 298, ప్రతికూలంగా 230 మంది ఓటేశారు. ఈ బిల్లు నెగ్గాలంటే టు థర్డ్ మెజార్టీగా 352 ఓట్లు రావాల్సి ఉండగా.. 298 మాత్రమే రావడంతో.. బిల్లు వీగిపోయినట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. 131 రాజ్యాంగ సవరణ బిల్లును వ్యతిరేకించి విపక్షాలు చారిత్రక తప్పిదం చేశాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. అయితే ఇది మహిళా రిజర్వేషన్ల బిల్లు కాదని, ముమ్మాటికి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర అని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే 2023 మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని అమలు చేయాలని రాహుల్‌గాంధీ అన్నారు. దీంతో మహిళా రిజర్వేషన్ల బిల్లును ఓడించి విపక్షాలు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విమర్శించారు . శుక్రవారం (ఏప్రిల్ 17) రాత్రి 7:45 గంటలకు లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఓడిపోయింది. ఈ బిల్లు ఆమోదం పొందడానికి 326 ఓట్లు అవసరం కాగా, అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో, సభ ప్రత్యేక సమావేశం ఉద్దేశ్యం నెరవేరలేదు. ఇప్పుడు ఈ బిల్లును ఆమోదింపజేయడానికి ప్రభుత్వానికి మిగిలిన మార్గాలు ఏమున్నాయి అనేదే ప్రశ్న. ఈ వివరణలో తెలుసుకుందాం..

ప్రశ్న 1: ప్రభుత్వం ఈ బిల్లును ఉమ్మడి సమావేశం ద్వారా ఆమోదించగలదా?
సమాధానం: లేదు, అస్సలు కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 108 ప్రకారం, ఉభయ సభల మధ్య అభిప్రాయ భేదం ఉన్నప్పుడు సాధారణ బిల్లుల కోసం మాత్రమే సంయుక్త సమావేశం నిర్వహిస్తారు. అయితే, రాజ్యాంగ సవరణ బిల్లు (131వ సవరణ బిల్లు) కోసం సంయుక్త సమావేశానికి ఎలాంటి నిబంధన లేదు. రాజ్యాంగ సవరణకు ఉభయ సభలలో ప్రత్యేక మెజారిటీ అవసరమని ఆర్టికల్ 368 స్పష్టంగా పేర్కొంది. ఏ సంయుక్త సమావేశం కూడా ఈ బిల్లును ఆమోదించలేదు. లోక్‌సభలో మెజారిటీ లభించకపోతే, సంయుక్త సమావేశానికి మార్గం మూసుకుపోతుంది. ప్రభుత్వానికి ఇదే అతిపెద్ద అడ్డంకి.

ప్రశ్న 2: ఈ బిల్లు ఆమోదం పొందకపోవడం మహిళా రిజర్వేషన్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుంది?
సమాధానం: అవును, ఇదే అతిపెద్ద ప్రభావం. 2023లో ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం (106వ సవరణ, నారీ శక్తి వందన్ చట్టం) ఇప్పటికే అమల్లోకి వచ్చింది, కానీ దాని అమలు డీలిమిటేషన్‌పై ఆధారపడి ఉంటుంది. మొదటి జనాభా లెక్కల తర్వాత డీలిమిటేషన్ పూర్తయ్యాక మాత్రమే మహిళా రిజర్వేషన్ అమలు అవుతుందని అసలు చట్టంలో పేర్కొన్నారు. దీనిని మార్చడానికి 131వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. దీని ప్రకారం డీలిమిటేషన్ 2011 జనాభా లెక్కల ఆధారంగా జరుగుతుంది. 2029 లోక్‌సభ ఎన్నికల నాటికే 33% మహిళా రిజర్వేషన్ ప్రారంభమవుతుంది. ఇప్పుడు, ఈ బిల్లు ఆమోదం పొందకపోతే, 2023 నాటి అసలు చట్టం యథాతథంగా ఉంటుంది. అంటే, తదుపరి జనాభా లెక్కలు, ఆ తర్వాత జరిగే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతంది. దీనిని 2034 ఎన్నికలలో లేదా ఆ తర్వాత అమలు చేయవచ్చని నిపుణులు అంటున్నారు. దీనివల్ల దానంతట అదే ఐదేళ్ల జాప్యం జరగదు, కానీ అసలు చట్టం కారణంగా జాప్యం జరుగుతుంది.

ప్రశ్న 3: భవిష్యత్తులో ప్రభుత్వానికి ఉన్న ఎంపికలు ఏమిటి? ఈ బిల్లును ఎలా ఆమోదించవచ్చు?
జవాబు: ప్రభుత్వానికి అనేక ఆచరణాత్మక ఎంపికలు ఉన్నాయి. కానీ వాటన్నింటికీ సమయం, రాజకీయ ఏకాభిప్రాయం అవసరం.
బిల్లును తిరిగి ప్రవేశపెట్టడం: ప్రభుత్వం ఇప్పుడు తదుపరి సమావేశంలో అంటే వర్షాకాల సమావేశం లేదా బడ్జెట్ సమావేశం సందర్భంగా లోక్‌సభలో బిల్లును తిరిగి ప్రవేశపెట్టవచ్చు. బిల్లును ప్రవేశపెట్టడం, చర్చించడం, ఓటింగ్ అనే మొత్తం ప్రక్రియ పునరావృతమవుతుంది.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 1,56,450.00 | 1,55,340.00 |
| ముంబయి | 1,55,920.00 | 1,54,270.00 |
| న్యూఢిల్లీ | 1,56,175.00 | 1,55,980.00 |



# వ్యాపారం

## ట్యాక్స్ భారం తప్పించుకోవాలా? సేవింగ్స్ పెంచుకోవాలా? మీ కోసమే ఈ స్మార్ట్ టిప్స్



కొత్త ఆర్థిక సంవత్సరం అనేది కేవలం పన్నుల లెక్కలు సరిచూసుకోవడానికి మాత్రమే కాదు.. మన ఆర్థిక స్థితిగతులను మార్చుకోవడానికి దొరికిన ఒక గొప్ప అవకాశం. కొత్త ఉత్సాహంతో మన డబ్బుపై పూర్తి నియంత్రణ సాధించడానికి ఇదే సరైన సమయం. ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే రాబోయే కాలంలో పెట్టబోయే ఖర్చులు, రాబడి, పెట్టుబడిపై ఒక స్పష్టత తెచ్చుకోవడం ముఖ్యం అంటున్నారు నిపుణులు. ఎక్కువ పొదుపు చేయాలన్నా, తెలివిగా పెట్టుబడి పెట్టాలన్నా లేదా అనవసర ఖర్చులను తగ్గించుకోవాలన్నా సరైన ప్రణాళిక ఎంతో అవసరం. ఇప్పుడు వేసుకునే బలమైన పునాది రాబోయే ఏడాది మొత్తం మనల్ని ఆర్థికంగా సురక్షితంగా ఉంచుతుంది. ఆర్థిక లక్ష్యాలను ఎలా చేరుకోవాలో వివరించే కొన్ని ముఖ్యమైన చిట్కాలను తెలుసుకుందాం..

**ఆర్థిక పరిస్థితిపై స్పష్టత**

కొత్త లక్ష్యాలను నిర్ణయించుకునే ముందు ప్రస్తుతం మీరు ఏ స్థితిలో ఉన్నారో గమనించడం చాలా ముఖ్యం. మీ ఆదాయం, ఖర్చులు, పొదుపు, పెట్టుబడులు ఇంకా ఉన్న అప్పులన్నింటినీ ఒక చోట రాసుకోండి. మీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిపై మీకు స్పష్టత ఉన్నప్పుడే వాస్తవానికి దగ్గరగా ఉండే లక్ష్యాలను పెట్టుకోగలరు. కేవలం 'నేను ఎక్కువ పొదుపు చేయాలి' అనుకోవడం కంటే.. నెలకు ఇంత మొత్తం లేదా ఏడాదికి లక్ష రూపాయలు అత్యవసర నిధిగా దాచుకోవాలి అనే స్పష్టమైన లక్ష్యాన్ని పెట్టుకోండి. ఇలా కొలవగలిగే లక్ష్యాలు మిమ్మల్ని నిరంతరం ప్రోత్సహిస్తాయి.

**అత్యవసర నిధి..**

జీవితంలో ఎప్పుడు ఎలాంటి కష్టాలు వస్తాయో ఎవరూ ఊహించలేరు. అందుకే కనీసం మూడు నుండి ఆరు నెలల ఖర్చులకు సరిపడా 'ఎమర్జెన్సీ ఫండ్' సిద్ధంగా ఉంచుకోవాలి. ఇది ఉద్యోగ మార్పు లేదా ఆరోగ్య సమస్యల సమయంలో మీకు కొండంత అండగా నిలుస్తుంది. అలాగే మీ ఆదాయాన్ని నిత్యావసరాలు, పొదుపు ఇంకా వినోదం వంటి విభాగాల కింద విభజించి ఒక బడ్జెట్ తయారు చేసుకోండి. కేవలం బడ్జెట్ రాసుకోవడమే కాదు దానిని క్రమం తప్పకుండా పాటించడం ముఖ్యం. చిన్న చిన్న ఖర్చులను కూడా ట్రాక్ చేయడం వల్ల ఎక్కడ డబ్బు వృథా అవుతుందో మీకు సులభంగా అర్థమవుతుంది.

## క్రెడిట్ ఉంది కదా అని తెగ వాడేస్తున్నారా? ఈ 8 ట్రాన్సాక్షన్స్ చేశారా అంతే



ప్రస్తుత డిజిటల్ యుగంలో క్రెడిట్ కార్డు అనేది మన జేబులో ఒక శక్తివంతమైన సాధనంలా మారింది. అత్యవసర సమయంలో డబ్బు సర్దుబాటు చేయడం నుండి షాపింగ్ మీద డిస్కౌంట్లు పొందడం వరకు ఇది ఎంతో సౌకర్యంగా ఉంటుంది. అయితే క్రెడిట్ కార్డు ఇచ్చే ఫ్లెక్సిబిలిటీని చూసి అన్నిటికీ దానినే వాడటం చాలా ప్రమాదకరం. కొన్ని రకాల లావాదేవీలకు క్రెడిట్ కార్డును ఉపయోగించడం వల్ల భారీగా వడ్డీలు చెల్లించడమే కాకుండా చట్టపరమైన చిక్కుల్లో కూడా పడే అవకాశం ఉంది. బ్యాంకులు ఇంకా నియంత్రణ సంస్థలు కొన్ని పరిమితులను విధించినప్పటికీ చాలామందికి వీటిపై అవగాహన ఉండదు. క్రెడిట్ కార్డు ద్వారా పొరపాటున కూడా చేయకూడని ఎనిమిది ముఖ్యమైన లావాదేవీల గురించి వివరంగా తెలుసుకుందాం.

**ప్రభుత్వ చెల్లింపుల వద్ద జాగ్రత్త**

ముందుగా స్టాక్ మార్కెట్ పెట్టుబడులకు క్రెడిట్ కార్డును వాడటం ఖచ్చితంగా మానుకోవాలి. అప్పు తెచ్చిన డబ్బుతో షేర్లు లేదా మ్యూచువల్ ఫండ్స్ కొనడాన్ని బ్యాంకులు అనుమతించవు. మార్కెట్ ఒడిదుడుకుల వల్ల నష్టం వస్తే అటు అప్పు తీర్చలేక ఇటు పెట్టుబడి కోల్పోయి తీరని ఇబ్బందుల్లో పడతారు. అలాగే కోర్టు ఆదేశించిన చెల్లింపులు అంటే భరణం, జరిమానాలు వంటివి క్రెడిట్ కార్డుతో చెల్లించడం కుదరదు. ఇవి మీ సొంత ఆస్తుల నుండి చెల్లించాల్సిన బాధ్యతలు కాబట్టి బ్యాంక్ డబ్బును ఇక్కడ అనుమతించరు. మనీ ఆర్డర్లు కూడా దీనికి మినహాయింపు కాదు. నగదు విత్ డ్రా పరిమితులను తప్పించుకోవడానికి చేసే ఇటువంటి ప్రయత్నాలను బ్యాంకులు మనీ లాండరింగ్ కింద పరిగణించే ప్రమాదం ఉంది.

**పన్నుల భారం..**

విదేశాలలో స్థిరాస్తులు కొనడానికి క్రెడిట్ కార్డు వాడటం చట్టరీత్యా నేరం. మన దేశంలో ఫెమా నిబంధనల ప్రకారం క్రెడిట్ కార్డు కేవలం షాపింగ్ లేదా ప్రయాణ ఖర్చులకే పరిమితం. భూమి లేదా ఇళ్లపై పెట్టుబడి పెట్టడానికి దీనిని వాడితే లీగల్ నోటీసులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇక పన్నుల విషయానికి వస్తే చాలా చోట్ల క్రెడిట్ కార్డు చెల్లింపులపై భారీగా 'కన్వీనియన్స్ ఫీజు' వసూలు చేస్తారు. నేరుగా బ్యాంక్ ట్రాన్స్ఫర్ చేయడం వల్ల ఈ అదనపు ఖర్చును ఆదా చేసుకోవచ్చు. పాత పన్ను బకాయిలు కూడా క్రెడిట్ కార్డు ద్వారా చెల్లించడం అంత శ్రేయస్కరం కాదు.

**ఆరోగ్యం, చదువు కోసం అప్పు వద్దు**

వైద్య ఖర్చులు లేదా కాలేజీ ఫీజుల విషయంలో క్రెడిట్ కార్డు వాడటం వల్ల మీరు బేరమాడే అవకాశాన్ని కోల్పోతారు. ఆసుపత్రులు సాధారణంగా వడ్డీ లేని ఈఎంఐ సౌకర్యాన్ని కల్పిస్తాయి. కానీ ఆ అప్పును క్రెడిట్ కార్డుకు మారిస్తే మీరు అధిక వడ్డీలు చెల్లించాల్సి వస్తుంది. అదేవిధంగా ఎడ్యుకేషన్ లోన్ల కంటే క్రెడిట్ కార్డు వడ్డీ రేట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. కాలేజీలు కూడా క్రెడిట్ కార్డు ద్వారా ఫీజు చెల్లిస్తే ప్రాసెసింగ్ ఫీజుల పేరుతో మీ జేబుకు చిల్లు పెడతాయి. ఇక ఇంటి రుణం విషయానికి వస్తే దాదాపు ఏ బ్యాంక్ కూడా క్రెడిట్ కార్డుతో నేరుగా పేమెంట్స్ తీసుకోదు.

# క్రీడలు

## టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌కు దమ్కీ ఇచ్చిన సంజూ శాంసన్.. ఎవరామే, అసలు మ్యాటర్ ఏంటంటే?



టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌కు దమ్కీ ఇచ్చిన సంజూ శాంసన్.. ఎవరామే, అసలు మ్యాటర్ ఏంటంటే?

ఝుఅయబ ఝుఎంశీఅ: కేరళకు చెందిన ఇద్దరు దిగ్గజ సెలబ్రిటీల మధ్య సాగిన ఆసక్తికర పోరులో టీమిండియా స్టార్ క్రికెటర్ సంజు శాంసన్ విజేతగా నిలిచాడు. మలయాళీ సెలబ్రిటీగా ఇప్పటివరకు అగ్రస్థానంలో ఉన్న స్టార్ హీరోయిన్ ను వెనక్కి నెట్టి, సంజు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రపంచకప్ విజయంతో పెరిగిన క్రేజ్ సంజును నంబర్ వన్ స్థానంలో నిలబెట్టింది. ఇంతకీ ఆమె ఎవరు, వీళ్లద్దరి మధ్య అసలేం జరిగిదో ఓసారి చూద్దాం..భారత క్రికెట్ జట్టులో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సంజు శాంసన్, ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఏకంగా మలయాళీ ముద్దుగుమ్మగా ఎంట్రీ ఇచ్చిన ఓ స్టార్ హీరోయిన్.. తెలుగు, తమిళం, హిందీలోనూ పేరు తెచ్చుకుంది. ఇటు టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ ఇలా ఇండస్ట్రీ ఏదైనా తన సత్తా చాటుతూ దూసుకపోతోంది. అయితే, తాజాగా వెల్లడైన సమాచారం మేరకు టీమిండియా ప్లేయర్ సంజూ శాంసన్, ఈ స్టార్ హీరోయిన్ ను వెనక్కునెట్టేసి అగ్రస్థానం దక్కించుకున్నాడు. ఆ వివరాలు ఓసారి చూద్దాం.. తాజా గణాంకాల ప్రకారం, ఇన్‌స్టాగ్రామ్‌లో సంజు శాంసన్ అనుచరుల సంఖ్య 19.1 మిలియన్లకు చేరుకుంది. దీనితో ఇప్పటివరకు 18.8 మిలియన్ల అనుచరులతో అగ్రస్థానంలో కొనసాగిన ఈ నటి రెండో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. కేవలం నెల రోజుల వ్యవధిలోనే సంజు ఫాలోయింగ్ ఊహించని రీతిలో పెరగడం విశేషం.

ప్రపంచకప్ విజయం.. మారిన జాతకం..

సంజు శాంసన్ సాధించిన ఈ అరుదైన ఘనతకు ప్రధాన కారణం 2026 టీ20 ప్రపంచకప్. స్వదేశంలో జరిగిన ఈ టోర్నీలో భారత జట్టు విజేతగా నిలవడంలో సంజు కీలక పాత్ర పోషించాడు. టోర్నీ ఆరంభంలో అవకాశాల కోసం నిరీక్షించినా, సూపర్ 8 దశ నుంచి తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. ముఖ్యంగా వెస్టిండీస్‌పై 97 పరుగులు, సెమీ ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 89 పరుగులు, ఫైనల్ మ్యాచ్‌లో మరో 89 పరుగులతో జట్టును గెలిపించి దేశవ్యాప్త అభిమానాన్ని సంపాదించుకున్నాడు. ఈ అద్భుత ప్రదర్శన అతడిని జాతీయ హీరోగా మార్చడంతో పాటు సోషల్ మీడియాలో ఫాలోవర్ల వరదను తెచ్చిపెట్టింది.

ఇంతకీ ఆ హీరోయిన ఎవరో తెలుసా..?

సంజూ శాంసన్ తో పోటీ పడిన ఈ స్టార్ హీరోయిన ఎవరో కాదండోయ్.. 'మహానటి' ఫేం కీర్తి సురేష్. దక్షిణాది సినిమాల్లో తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న కీర్తి సురేష్, ఇప్పటికీ సామాజిక మాధ్యమాల్లో చాలా చురుగ్గా ఉంటారు. మలయాళంతో పాటు తెలుగు, తమిళ భాషల్లో ఆమెకు ఉన్న ఆదరణ అపారం. అయితే, క్రికెట్ ప్రపంచంలో సంజు సాధించిన ప్రపంచకప్ ఘనత కేవలం కేరళకే పరిమితం కాకుండా యావత్ భారతదేశాన్ని ఆకర్షించింది.

## గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్... ఉత్కంఠ పోరులో కోల్‌కతాపై గుజరాత్ విక్టరీ



కామెరూన్ గ్రీన్ (79) ఒంటరి పోరాటం వృథా

బౌలింగ్‌లో 3 వికెట్లతో మెరిసిన కగిసో రబాడ

ఐపీఎల్ 2026లో భాగంగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో గుజరాత్ టైటాన్స్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (86; 50 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లు) ఆడిన అద్భుతమైన ఇన్నింగ్స్ గుజరాత్ విజయంలో కీలకపాత్ర పోషించింది. 181 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్, మరో రెండు బంతులు మిగిలి ఉండగానే 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. లక్ష్య ఛేదనలో గుజరాత్ టైటాన్స్‌కు మంచి ఆరంభం లభించింది. కెప్టెన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. సాయి సుదర్శన్ (22), జోస్ బట్లర్ (25) వేగంగా పరుగులు సాధించి ఔటయ్యారు. ఆ తర్వాత గిల్ బాధ్యతాయుతంగా ఆడి జట్టును విజయానికి చేరువ చేశాడు. గిల్ ఔటైన తర్వాత కాస్త ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, రాహుల్ తెవాటియా, షారుఖ్ ఖాన్ మిగిలిన లాంఛనాన్ని పూర్తి చేసి జట్టుకు విజయాన్ని అందించారు. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి రెండు వికెట్లు తీశాడు. అంతకుముందు, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా, కామెరూన్ గ్రీన్ (79 పరుగులు; 55 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సర్లు) ఒంటరి పోరాటంతో నిర్ణీత 20 ఓవర్లలో 180 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ రహానే డకౌట్ కాగా, ఇతర బ్యాటర్లు విఫలమయ్యారు. రోవ్‌మన్ పావెల్ (27), రమణ్ దీప్ సింగ్ (17) కాసేపు గ్రీన్‌కు సహకరించారు. గుజరాత్ బౌలర్లలో కగిసో రబాడ 3 వికెట్లతో సత్తా చాటగా, మహమ్మద్ సిరాజ్ పొదుపుగా బౌలింగ్ చేసి 2 వికెట్లు పడగొట్టాడు.

# డెంటల్ డాక్టర్ శర్మాజీ పాలనురుగు సౌందర్యం



స్టన్నింగ్ అప్పియరెన్స్ తో మైండ్ బ్లాక్ చేయడం ఎలానో సౌందర్య శర్మనే అడగాలి. రక్తాంచల్ వెబ్ సిరీస్ తో ఈ భామ పేరు మార్మోగింది. రక్తాంచల్ పార్ట్ 1, 2 లో ఈ అమ్మడి నటనకు యువతరం బాగా కనెక్టయిపోయారు. వరుసగా బోల్డ్ ఫోటోషూట్లతో మతులు చెడగొట్టే ఈ బ్యూటీ ఇటీవల బాలీవుడ్ లో బిజీ ఆర్టిస్టుగా మారింది. తాజాగా సౌందర్య షేర్ చేసిన మరో హాట్ ఫోటోషూట్ వెబ్ ని షేక్ చేస్తోంది. ఈ ఫోటోషూట్ లో సౌందర్య పాలనురుగు దేహశిరులు స్పెషల్ ట్రీట్ గా మారాయి. బ్యూటీ విత్ మైండ్ అంటే సౌందర్య శర్మ అనే విషయం తెలిసింది కొద్దిమందికే. రక్తాంచల్ వెబ్ సిరీస్‌లో హాట్‌నెస్ కంటెంట్ తో కళ్లు చెదిరే ట్రీటిచ్చిన ఈ బ్యూటీ ఒక క్వాలిఫైడ్ డెంటిస్ట్ అనే సంగతి తక్కువ మందికి తెలుసు. డాక్టర్ల కుటుంబం నుంచి వచ్చిన సౌందర్య మెడిసిన్ పూర్తి చేసింది. సౌందర్య సర్టిఫైడ్ డెంటిస్ట్ .. నటనలోకి రాకముందు ఢిల్లీలో ప్రాక్టీస్ చేసింది. ఓ ఇంటర్వ్యూలో సౌందర్య మాట్లాడుతూ– నేను ఒక సర్టిఫికేట్ డెంటిస్ట్‌ని, ఢిల్లీలో క్లినిక్ కూడా ఉంది. నేను నటిని కావాలనే నా కలల కోసం దానిని వదులుకున్నాను. నేను కొంతకాలం ప్రాక్టీస్ చేశాను.. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసాను అని తెలిపింది. నటిగా మారడానికి ప్రేరేపించిన అంశం ఏమిటి? అని ప్రశ్నిస్తే... సౌందర్య ఇలా చెప్పింది, నేను చదువులో బాగానే మెరిట్‌తో ఉన్నాను.. మా కుటుంబంలో అందరూ ఉన్నతవిద్యావంతులు. డాక్టర్, ఇంజనీర్ లు ఉన్నారు. కానీ నేను నటిని అవుతానని కలలో కూడా అనుకోలేదు. ఎల్లపుడూ పాటలను చూసి ఆకర్షితురాలిని అయ్యేదానిని. కెమెరా ముందు నటులు ఎలా చేస్తారో చూసి ఆశ్చర్యపోయాను. నేను హాలీవుడ్ చిత్రాలను చూడటం ప్రారంభించాను. చివరికి నటిగా మారాను అని తెలిపింది. సౌందర్య 2017లో బాలీవుడ్ చిత్రం రాంచీ డైరీస్%–%తో తన నటనా జీవితాన్ని ప్రారంభించింది. దీనిని ప్రముఖ నటుడు అనుపమ్ ఖేర్ నిర్మించారు. ఆ తర్వాత రక్తాంచల్ సిరీస్ తో తన పేరు మార్మోగిపోయింది. కంట్రీ మాఫియా, కర్మ యుధ్ అనే సిరీస్ లలోను నటించింది. ఇప్పుడు బాలీవుడ్ లో ఫుల్ బిజీ ఆర్టిస్టుగా కెరీర్ ని సాగిస్తోంది.

# రోజుకో బికినీ పిక్ హీట్ పెంచుతున్న హాట్ బ్యూటీ



హిందీ టీవీ నటిగా మంచి గుర్తింపు దక్కించుకుని అక్కడ నుండి బాలీవుడ్ లో వరుసగా హాట్ బ్యూటీ క్రేజ్ తో సినిమాలు చేస్తున్న మౌని రాయ్ ఇటీవల బ్రహ్మాస్త్ర సినిమాలో మంచి పాత్రను పోషించి ఆకట్టుకున్న విషయం తెల్సిందే. తాజాగా ఈ అమ్మడి జోరు మరింతగా పెరిగే విధంగా సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ దక్కింది. ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు రెగ్యులర్ గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తోంది. ముఖ్యంగా రోజు కూడా బికినీ పిక్స్ తో హీట్ పెంచుతోంది. అసలే సమ్మర్ వేడిని తట్టుకోలేక పోతున్నాం అంటే ఈ అమ్మడి యొక్క హాట్ ఫోటోలతో క్రియేట్ అవుతున్న హీట్ తట్టుకోలేక పోతున్నాం అంటూ నెటిజన్స్ ఈ బికినీ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు.

క్యూంకీ సాస్ భీ కభీ బహూ థీ సీరియల్ లోని కృష్ణ తులసి పాత్రలో నటించి మెప్పించింది. ముఖ్యంగా ఈమె నాగిన్ సీరియల్ లో చేసిన శివన్యా మరియు శివాంగీ పాత్రలతో దేశవ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకుంది. ఆ పాపులారిటీతోనే బ్రహ్మాస్త్ర సినిమాలో ఈ అమ్మడికి విలన్ రోల్ దక్కింది.ఇదే రేంజ్ లో బికినీ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటే ముందు ముందు ఈమె యొక్క అందాల ఆరబోతకు అంతా ఫిదా అవ్వడం మాత్రమే కాకుండా సౌత్ లో కూడా వరుసగా ఆఫర్లు దక్కే అవకాశం ఉంది అంటూ టాక్ వినిపిస్తుంది. ఆకట్టుకునే ఈ అమ్మడి బికినీ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.

# అనుష్క కంటే ముందు విరాట్‌తో రెండేళ్లు ప్రేమలో?

విరాట్ కోహ్లీ– అనుష్క శర్మ జంట ప్రేమాయణం, పెళ్లి అంతా ఒక అందమైన కల. ఇప్పుడు ఈ జంటకు ఒక కుమార్తె కూడా ఉంది. వన్ ఫైన్ డే డెస్టినేషన్ వెడ్డింగ్ తో ఒకటయ్యే ముందు ఈ జంట షికార్లు నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లో నిలిచేవి. అయితే విరాట్ ఒక్కరితోనే డేటింగ్ చేసాడా? అనుష్కను ప్రేమించక ముందు ఎవరితోను డేటింగ్ చేయలేదా? అంటే దానికి సమాధానం ఇక్కడ ఉంది. బాలీవుడ్ ట్యాలెంటెడ్ గర్ల్ అనుష్క శర్మతో డేటింగ్ ప్రారంబించక ముందు విరాట్ మనసు దోచిన మరో అందగత్తె కూడా ఉంది. ఈ బ్యూటీ పేరు ఇజబెల్లా లైట్. ఈ విదేశీ అందగత్తెకు విరాట్ అత్యంత సన్నిహితుడు. బాలీవుడ్ స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా కూడా తనకు స్నేహితుడు అని ఇజబెల్లా పలుమార్లు వెల్లడించింది. కానీ ఆ ఇద్దరిలో ఎవరిని ప్రేమించింది? అనే విషయాన్ని కూడా ఓ ఇంటర్వ్యూలో ఓపెనైంది.పురాణీ జీన్స్‌లో తనూజ్ విర్వాణితో కలిసి నటించిన జాబెల్లె లైట్ అందానికి భారతీయులు ఫిదా అయిపోయారు. కాలక్రమంలో కరణ్ జోహార్ కాఫీ షోలో ఇజబెల్లా ప్రత్యక్షమైంది. విరాట్ తో స్నేహాన్ని ఈ బ్యూటీ ఖండించలేదు. అలాగే సిద్ధార్థ్ మల్హోత్రా స్నేహితుడు అని కూడా తెలిపింది. ఇప్పటికీ తాము కలుస్తుంటామని వెల్లడించింది. నా మగ స్నేహితుల మీద ఈ రకమైన శ్రద్ధ .. ఇప్పటికి మూడు అనుభవాలతో ముడిపడి ఉన్నాయి. కానీ నేను చాలా ఇబ్బందిగా భావిస్తున్నాను. నేను నా పని గురించి తప్ప ప్రతిచోటా కనిపించాలని వినిపించాలని కోరుకునే అమ్మాయిని కాదు... అని తెలిపింది. ఇజాబెల్లె తన జీవితంపై మీడియా అసత్యాలు రాసిందని వాపోయింది. మీడియాలోని కొన్ని వర్గాలు నా గురించి చాలా ఎక్కువ ప్రచారం చేసాయి. ఆ పుకార్లేవీ నిజాలు కావు... ఫరవాలేదులే... నేను ఈ వృత్తిలో ఉన్నాను. అక్కడ ప్రజలు నా జీవితం గురించి ఆసక్తిగా ఉంటారు. ఇది నా పనిలో భాగం కాబట్టి నేను అర్థం చేసుకున్నాను... అని అన్నారు. తొలి చిత్రం పురాణీ జీన్స్ సహనటుడు తనున్ విర్వాణితో లింక్–అప్ పుకార్లు కూడా ఉన్నాయి. కానీ వాటిని ఇజబెల్లే ఖండించింది. తనుజ్ నా సహనటుడు.. మేము పురాణి జీన్స్ కోసం వర్క్‌షాప్‌లను ప్రారంభించినప్పటి నుండి నిజంగా మంచి స్నేహితులం అయ్యాము. మేం ఎల్లప్పుడూ ఒకరినొకరు కలుస్తాము. అతని తల్లిదండ్రులు కూడా నాకు తెలుసు. వారు నాకు చాలా మంచి కుటుంబం వంటి వారు. అంతకు మించి ఏదీ లేదు అని తెలిపింది. క్రికెటర్ విరాట్ కోహ్లీతో డేటింగ్ చేస్తున్నట్టు ఇజాబెల్లె అంగీకరించింది. నేను ఇండియా వచ్చినప్పుడు నా మొదటి భారతీయ స్నేహితుల్లో విరాట్ ఒకడు. మేము చాలా కాలం పాటు డేటింగ్ చేసాము.



దాదాపు రెండేళ్లు కలిసి ఉన్నాం. కానీ మేము దానిని పబ్లిక్ చేయదలచుకోలేదు. కాబట్టి విరాట్ తో నాకు సంబంధం ఉంది. కానీ సిద్ధార్థ్ నాకు స్నేహితుడు మాత్రమే.. మేం కలిసి సమయాన్ని కూడా గడుపుతాము... అని నిజాయితీగా మాట్లాడింది.



# అక్కడి టాటూ చూపిస్తూ మత్తెక్కిస్తున్న దివి

తెలుగు బిగ్ బాస్ ద్వారా పాపులారిటీని దక్కించుకున్న ముద్దుగుమ్మ దివి. ఈ అమ్మడు బిగ్ బాస్ కు ముందు చాలా సినిమాల్లో నటించింది. కానీ ఏ ఒక్క సినిమా కూడా గుర్తింపు తెచ్చి పెట్టలేక పోయింది.

అంతే కాకుండా ఈ అమ్మడు సోషల్ మీడియాలో అప్పుడు కూడా యాక్టివ్ గా ఉండేది.. కానీ ఇప్పుడు మాత్రమే ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

చీర కట్టులో.. మోడ్రన్ డ్రెస్ లో.. లంగా ఓనీలో ఇలా అన్ని రకాల డ్రస్ ల్లో కూడా ఈ అమ్మడు అందాల ఆరబోత చేస్తూ పిచ్చెక్కిస్తోంది. ముఖ్యంగా దివి నడుము నాభి అందం చూపిస్తూ షేర్ చేసిన ఫోటోలు ఎక్కువ శాతం సోషల్ మీడియాలో నెటిజన్స్ దృష్టిని ఆకర్షిస్తూ ఉంటాయి.ఈసారి తన ఎద భాగంకు పైన ఉన్న టాటూను చూపిస్తూ కవ్విస్తూ ఈ ఫోటో షూట్స్ తో రెచ్చగొడుతోంది. ముద్దుగుమ్మ దివి యొక్క అందాల ఆరబోత విషయంలో తనకు తానే సాటి అంటూ మళ్లీ నిరూపించుకుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి అందం ఉన్న దివికి అదృష్టం కలిసి రాకపోవడంతో స్టార్స్ కు జోడీగా అవకాశాలు రావడం లేదు అంటూ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు బిగ్ బాస్ తర్వాత ఈ అమ్మడికి మంచి పాపులారిటీ పెరిగి సిరీస్ లు మరియు చిన్న సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటుంది. ఈ అమ్మడి అందంకు ఇతర భాషల్లో బ్రహ్మరథం పట్టే అవకాశాలు ఉన్నాయి. అటుగా ఏమైనా ప్రయత్నాలు చేస్తుందేమో చూడాలి.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com